# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 20, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) బుధవారం - 09 - ఏప్రిల్ - 2025


## చేదుగా ఉన్నా మందులు వేసుకోవాల్సిందే

గత వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేల్చిన టారిఫ్‌లబాంబుతో అగ్రరాజ్యం సహా ప్రపంచ మార్కెట్లు కుదేలయ్యాయి.



ఫ్లోరిడా: గత వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేల్చిన టారిఫ్‌లబాంబుతో అగ్రరాజ్యం సహా ప్రపంచ మార్కెట్లు కుదేలయ్యాయి. మిగతా 2లో

## సముద్రంలో కూలిన హెలికాప్టర్.. ముగ్గురు మృతి

జపాన్‌లో హెలికాప్టర్ ప్రమాద ఘటన చోటుచేసుకుంది



టోక్యో: జపాన్‌లో హెలికాప్టర్ ప్రమాద ఘటన చోటుచేసుకుంది. మెడికల్ మిగతా 2లో

## లాక్‌డౌన్‌లోకి కెనడా పార్లమెంట్

ఆగంతకుడు లోపలికి ప్రవేశించడమే కారణం

కెనడా పార్లమెంట్ భవనం ఉన్నట్టుండి లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది.



ఒట్టావా: కెనడా పార్లమెంట్ భవనం ఉన్నట్టుండి లాక్‌డౌన్‌లోకి వెళ్లిపోయింది. ఓ వ్యక్తి ఆ భవనంలోకి అనధికారికంగా ప్రవేశించి, రాత్రంతా అక్కడే ఉండడమే ఇందుకు మిగతా 2లో

# పోలీసులను బట్టలూడదీసి కొడతాం

### రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో జగన్ తీవ్ర వ్యాఖ్యలు

పోలీసుల యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్

చంద్రబాబు నియంతలా వ్యవహరిస్తున్నారని మండిపాటు



శ్రీసత్యసాయి జిల్లా : వైసీపీ అధినేత జగన్ శ్రీసత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించారు. ఇటీవల హత్యకు గురైన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలీసులపై విరుచుకుపడ్డారు. బట్టలూడదీసి కొడతామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా

## ఏపీలో నిలిచిన ఆరోగ్య శ్రీ సేవలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. తమ బిల్లులు చెల్లించడం లేదని.. ప్రయివేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు బ్రేకులు వేసాయి.

ఏపీలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిచిపోవడంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల వివాదాస్పద ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. తమ బిల్లులు చెల్లించడం లేదని.. మిగతా 2లో

## 'తోలు తీస్తా, తాట తీస్తా అంటాడు..

# ఊళ్లో మాత్రం ఉండడు'

### రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది

ఏపీలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

వైఎస్సార్‌సీపీదిగిపోయే నాటికి గోదాంల్లో ఉన్న మద్యాన్ని ప్రభుత్వం అమ్మింది

ఆ మద్యానికి ఎందుకు టెస్టులు చేయించలేదు

వైఎస్సార్‌సీపీహయాంలో మీరు మద్యంపై ఆరోపణలు చేశారు

మరి ఆ డిస్టలరీలను ఎందుకు రద్దు చేయలేదు

పవన్ కళ్యాణ్ కొన్ని సార్లు కొన్ని అవతారాల్లో కనిపిస్తాడు

సమీక్షలకు హాజరు కాడు.. క్యాబినెట్ మీటింగ్‌లకు అందుబాటులో ఉండడు

మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజం



తాడేపల్లి: ఏపీలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు మంచి నీళ్లకు అల్లాడిపోతుంటే మరొకవైపు మద్యం మాత్రం ఏరులై పారుతోందని మాజీ మంత్రి , వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని విమర్శించారు. 10 నెలల కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా, మిగతా 2లో

## మత సంస్థలపై బీజేపీ పెత్తనం



- క్రైస్తవ ఆస్తులు, ఆలయ భూములపైనా కన్నేసింది
- దేశంలోని మత సంస్థలన్నిటిపైనా బీజేపీ పెత్తనం చెలాయించేందుకే రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును ముందుకు తెచ్చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు.
- క్రైస్తవ ఆస్తులపైనా బీజేపీ కన్నేసిందని, దేవాలయ భూములపైనా నిఘా ఉంచిందని ఆరోపించారు.

విజయవాడ : దేశంలోని మత సంస్థలన్నిటిపైనా బీజేపీ పెత్తనం చెలాయించేందుకే రాజ్యాంగ విరుద్ధమైన మిగతా 2లో

## ముద్రా యోజనకు పదేళ్లు...

# మహిళలతో మోదీ భేటీ

జూట్ బ్యాగులు తయారుచేస్తున్నా

బ్యాంకు రూ.రెండు లక్షల ముద్రా రుణం ఇచ్చింది

సకాల రుణ చెల్లింపుతో మరో 9.5 లక్షలు ఇచ్చారు

వ్యాపారాన్ని విస్తరించా.. నా వద్ద 15మంది పనిచేస్తున్నారు

ప్రధానికి తెలిపిన ఏపీకి చెందిన ముద్రా లబ్ధిదారు

రూ.33 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని వెల్లడి



న్యూఢిల్లీ: సమ్మిళిత సామాజిక వృద్ధిని, ఆర్థికస్వేచ్ఛను ముద్రా రుణాలు మహిళలకు అందించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ పథకం దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చి పదేళ్లు అయిన సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని తన అధికార నివాసంలో ముద్రా రుణాల లబ్ధిదారులతో ప్రధాని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక మహిళతో ప్రధాని సంభాషించారు. ముద్రా రుణాల వల్ల తనకు కలిగిన లబ్ధిని మోదీకి ఆమె వివరించారు. "2009లో నాకు పెళ్లయింది. 2019 వరకు ఇంటికే మిగతా 2లో

## సుప్రీంకోర్టులో మిథున్ రెడ్డికి ఊరట..

# పోలీసులకు నోటీసులు



- వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టులో ఊరట లభించింది.
- మద్యం అమ్మకాల విషయంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌లో భాగంగా తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ధర్మాసనం ఆదేశించింది. మిగతా 2లో

## బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్



- కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది.
- నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

హైదరాబాద్: కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.' మిగతా 2లో

## ఆ భూములను హెచ్‌సీయూకే ఇవ్వాలి



- మీనాక్షీ నటరాజన్‌కు విద్యార్థుల వినతి
- కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై.. అధ్యాపకులు, విద్యార్థులతో మీనాక్షి భేటీ
- ప్రొఫెసర్లు, ఎన్జీవో ప్రతినిధులతోనూ సమావేశం.. అభిప్రాయ సేకరణ

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములను హెచ్‌సీయూకే రిజిస్టర్ చేయించాలని ఆ యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌ను కోరారు. మొత్తం భూమిని వర్సిటీకి రిజిస్టర్ చేయడమే కాకుండా.. మిగతా 2లో

# ఆ ఇద్దరి వల్లే

# టీ.కేబినెట్ విస్తరణకు బ్రేక్!

- తొలివారం గడిచినా మంత్రివర్గం విస్తరణ ముహూర్తం మాత్రం ఖరారు కాలేదు
- ప్రభుత్వం కొలువుదీరిన 15 నెలలకు మంత్రి పదవులు భర్తీ చేస్తారని ప్రచారం
- మంత్రివర్గంలో మొత్తం 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం సీఎంతో కలిపి 12 మంది
- మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, ఈ సారికి నాలుగు భర్తీ చేయాలని భావించారు
- అయితే వివిధ కారణాలతో నెల రోజులు కాస్త అనేక వాయిదాలు పడుతూ 15 నెలలు గడిచింది



స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం, మంత్రివర్గంలో పలు జిల్లాలు, కులాలు, మతాల వారికి ప్రాతనిధ్యం లేకపోవడంతో ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలలో విస్తరణ చేపట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావించింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర సీనియర్లను ఢిల్లీకి పిలిపించి చర్చలు జరిపింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందని ప్రచారం జరిగింది. ఆ ముహూర్తం మీరిపోయింది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం ఊసులేకపోయింది.

హైదరాబాద్ : ఈ నెల తొలివారంలో జరుగుతుందని అనుకున్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు బ్రేక్ పడింది. తొలివారం గడిచినా మంత్రివర్గం విస్తరణ ముహూర్తం మాత్రం ఖరారు కాలేదు. ఇప్పట్లో మంత్రివర్గాన్ని విస్తరించే సూచనలు కనిపించడం లేదంటున్నారు. ప్రభుత్వం కొలువుదీరిన 15 నెలలకు మంత్రి పదవులు భర్తీ చేస్తారని ప్రచారం జరిగింది. మిగతా 2లో

## చేదుగా ఉన్నా మందులు వేసుకోవాల్సిందే

దీంతో ఆర్థిక మాంద్యం భయాలు నెలకొన్నాయి. ఈ పరిస్థితులపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు అనారోగ్యాన్ని బాగు చేసుకోవాలంటే చేదుగా ఉన్నా సరే మెడిసిన్ తీసుకోవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఇక, వాణిజ్య లోటు పరిష్కారమయ్యేవరకు సుంకాల తగ్గింపు ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు."ప్రపంచ మార్కెట్లు పతనమవ్వాలని నేను కోరుకోలేదు. భారీ అమ్మకాల గురించి కూడా ఆందోళన చెందడం లేదు. ఎందుకంటే కొన్నిసార్లు సమస్య పరిష్కారం కోసం మెడిసిన్ తీసుకోవాల్సి ఉంటుంది. నేను చాలామంది నేతలతో మాట్లాడా. ఐరోపా, ఆసియా దేశాధినేతలతో చర్చించా. ఇప్పుడు వాళ్లు మాతో ఒప్పందం కుదుర్చుకోవడం కోసం ఆరాటపడుతున్నారు. వారికి నేను ఒకటే చెప్పా.. వాణిజ్య లోటును మేం కొనసాగించలేం. అది పరిష్కారమైతేనే టారిఫ్‌లపై చర్చలకు ముందుకొస్తాం" అని ట్రంప్ వెల్లడించారు.చైనా, ఈయూ దేశాలతో భారీ ఆర్థికలోటుకు సుంకాలే తగిన పరిష్కారమని ట్రంప్ ఈసందర్భంగా పేర్కొన్నారు. తన చర్యల ఫలితంగా అమెరికాలోకి బిలియన్ డాలర్ల ప్రవాహం మొదలైందని వ్యాఖ్యానించారు. పాలనా కాలంలో బైడెన్ నిర్లక్ష్యం వల్ల వివిధ దేశాల మిగులు పెరిగిపోయిందని విమర్శించారు. టారిఫ్‌ల అంశంపై ఇప్పటికే భారత్ సహా 50 దేశాలు అమెరికా సర్కారుతో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## సముద్రంలో కూలిన హెలికాప్టర్.. ముగ్గురు మృతి

హెలికాప్టర్ సముద్రంలో కూలిపోవడంతో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మరో ముగ్గురిని సహాయక బృందాలు రక్షించాయి. మృతిచెందిన వారిలో వైద్యుడు కూడా ఉన్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు.వివరాల ప్రకారం.. జపాన్‌లో సాధారణంగా డాక్టర్ హెలికాప్టర్ అని పిలువబడే విమానం యూరోకాప్టర్ ఇసి-135 ప్రమాదానికి గురైంది. ఆదివారం నాగసాకి ప్రిఫెక్చర్‌లోని విమానాశ్రయం నుంచి ఫుకుయోకాలోని ఆసుపత్రికి రోగులను తీసుకెళ్తుండగా ప్రమాదం జరిగింది. నైరుతి జపాన్ ప్రాంతంలోని సముద్రంలో కూలిపోయింది. ఈ ప్రమాద సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన జపాన్ కోస్ట్ గార్డ్, సహాయక బృందాలు ముగ్గురిని కాపాడారు.అనంతరం, ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించినట్టు అధికారులు వెల్లడించారు. మృతిచెందిన వారిలో వైద్య వైద్యుడు కీ అరకావా (34), రోగి మిత్సుకి మోటోయిషి (86), ఆమె సంరక్షకురాలు కజుయోషి మోటోయిషి (68) ఉన్నారని అధికారులు తెలిపారు. తరువాత వారి మృతదేహాలను జపాన్ ఎయిర్ సెల్ఫ్-డిఫెన్స్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా నీటి నుండి వెలికితీశారు. ప్రాణాలతో బయటపడిన వారిలో హెలికాప్టర్ పైలట్ హిరోషి హమడ (66), మెకానిక్ కజుటో యోషిటకే, నర్సు సకురా కునిటకే(29) ఉన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన ముగ్గురు హైపోథర్మియాకు గురయ్యారని వైద్యులు వెల్లడించారు.

## లాక్‌డౌన్‌లోకి కెనడా పార్లమెంట్

కారణమని పోలీసులు చెప్పారు. పార్లమెంట్ హిల్స్ ఈస్ట్ బ్లాక్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం అతడిని అదుపులోకి తీసుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ఆగంతకుడి వద్ద ఏవైనా ఆయుధాలు ఉన్నాయా? అనే తెలియరాలేదు.ఈస్ట్ బ్లాక్‌లో గుర్తు తెలియని వ్యక్తి ఉన్నట్లు సమాచారం తెలిసిన వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించామని పోలీసులు వెల్లడించారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అన్నారు. ఆగంతకుడు ఎవరిపైనా దాడి చేయలేదని వెల్లడించారు. అతడు ఎవరు? ఎలా లోపలికి వచ్చాడు? అతడి ఉద్దేశం ఏమిటి? అతడి వెనుక ఎవరున్నారు? అనే దానిపై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మార్చి 23న పార్లమెంట్‌ను రద్దుచేసిన సంగతి తెలిసిందే. మరో ఆరు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది.

## బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్

దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా?,లి ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి. అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం. బండి సంజయ్ లో రోజురోజుకు అభద్రత భావం పెరిగిపోతుంది. మోదీ, అమిత్ షా అనుమతి లేకుండా కనీసం టిఫిన్ కూడా చెయ్యడు. సొంత పార్టీ కార్యకర్తలే బండి సంజయ్ వైఖరిపై గుర్రుగా ఉన్నారు. అధ్యక్ష పదవి రాదని తెలిసి బండి సంజయ్ ఆగమాగం అయితుండు. గుర్తింపు కోసమే తాను కేంద్రమంత్రిని అని మర్చిపోయి దిగజారి బండి సంజయ్ మాట్లాడుతుండు. బీజేపీలో ఉనికి కోసం బండి సంజయ్ ఆరాటం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి బండి సంజయ్ కి కనిపించకపోవడం విడ్డూరం. సుదీర్ఘ కాలం అయినా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నియామకం చేసుకోలేని బీజేపీకి కాంగ్రెస్ హై కమాండ్ గురించి మాట్లాడే హక్కే లేదు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి పట్టు సాధించి బట్టే బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందని అవగాహన లేకుండా బండి మాట్లాడుతున్నారు. హెచ్ సీయూ అంశం ఉన్నత న్యాయ స్థాన పరిదిలో ఉంది. ప్రభుత్వం కమిట్ వేసింది. రాజకీయ అవసరాల కోసం బండి సంజయ్ మాట్లాడడం సమంజసం కాదు. మైనార్టీ హక్కుల కోసం నిలబడి కాంగ్రెస్ వక్ఫ్ బోర్డు బిల్లు పై నిర్ణయం తీసుకు ంది. కార్పొరేట్ సంస్థలను నయన భయానా బెదిరించి నిధులు రాబట్టుకున్న బీజేపీ నంబర్ వన్ గా నిలిచింది. సన్న బియ్యం బీజేపీ ఇస్తుంటే దేశం మొత్తం ఇవ్వచ్చు కదా?, సన్న బియ్యంతో తెలంగాణలో నిరుపేదలకు అసలైన పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దేశ చరిత్రలో నిలిచిపోయే కుల గణన, బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ సన్న బియ్యంను కాంగ్రెస్ హయంలో అమలు అయ్యాయి' అని స్పష్టం చేశారు.

## ఆ భూములను హెచ్‌సీయూకే ఇవ్వాలి

బయోడైవర్సిటీ హెరిటేజ్ జోన్‌గా ప్రకటించేలా చూడాలన్నారు. ఆదివారం మీనాక్షి.. గచ్చిబౌలి స్టేడియంలో హెచ్‌సీయూ అధ్యాపకులు, విద్యార్థులతో సమావేశమయ్యారు. కంచ గచ్చిబౌలి భూ ముల వివాదంపై వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ భూ ముల వివాదం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో.. దీని పై నిజనిర్ధారణకు అభిప్రాయ సేకరణ చేపట్టాలని మీనాక్షీ నటరాజన్‌కు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించినట్లు తెలుస్తోంది. రాహుల్ సూచన మేరకే శనివారం హైదరాబాద్‌కు వచ్చిన మీనాక్షి.. నేరుగా సచివాలయానికి వెళ్లి గచ్చిబౌలి భూములపై ప్రభుత్వం నియమించిన మంత్రుల కమిటీని కలిసి వారి అభిప్రాయాలు తీసుకున్నారు. హెచ్‌సీయూ అధ్యాపకులు, విద్యార్థులతోపాటు కాంగ్రెస్ నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధుల నుంచి కూడా ఆమె సమాచారం సేకరించినట్లు తెలిసింది. సోమవారమూ అభిప్రాయాలు సేకరించి.. సాయంత్రం అ హ్మదాబాద్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో అహ్మదాబాద్‌లో ఏఐసీసీ విస్తృత స్థాయి సమావేశం, సీడబ్ల్యూసీ భేటీ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా, కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై హైదరాబాద్‌లో సేకరించిన అభిప్రాయాలపై నివేదికను అహ్మదాబాద్‌లో రాహుల్‌గాంధీకి మీనా క్షీ నటరాజన్ ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. ఆ నివేదికను పరిశీలించి.. రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐసీసీ నాయకత్వం దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## ఏపీలో నిలిచిన ఆరోగ్య శ్రీ సేవలు

ప్రయివేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు బ్రేకులు వేసాయి.అయితే.. ఏపీలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిచిపోవడంపై కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల వివాదాస్పద ట్వీట్ చేశారు. కూటమి ప్రభుత్వాన్ని ఏకీపారేస్తూ... సోషల్ మీడియా వేదికగా ఫైర్ అయ్యారు షర్మిల. పేరుకు రైజింగ్ స్టేట్.. కానీ వైద్య సేవలకు మాత్రం దిక్కే లేదని మండిపడ్డారు షర్మిల పేదోడి ఆరోగ్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భరోసా అసలు లేదని... ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శలు చేశారు. ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని నిప్పులు జరిగారు. ఆరోగ్యశ్రీ సేవల కింద 3500 కోట్లు పెండింగ్ లో పెట్టడం నిజంగా సిగ్గుచేటు అంటూ విమర్శలు చేశారు. గడిచిన తొమ్మిది నెలలుగా పూర్తిస్థాయిలో బకాయిలు విడుదల చేయకుండా వైద్య సేవలు ఆపేదాక చూడడం ఏంటి అంటూ నిప్పులు జరిగారు షర్మిల.ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తోందని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారని... ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే.. బకాయిలు చెల్లించాలని కూడా డిమాండ్ చేశారు షర్మిల. వైద్య సేవలను విస్తృత పరుస్తామని, వైద్యానికి గ్లోబల్ సిటీగా చేస్తామని, గొప్పలు చెప్పే చంద్రబాబు గారు.. ముందు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయండి అంటూ డిమాండ్ చేశారు షర్మిల.

## సుప్రీంకోర్టులో మిథున్ రెడ్డికి ఊరట.. పోలీసులకు నోటీసులు

ఢిల్లీ: వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మద్యం అమ్మకాల విషయంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌లో భాగంగా తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ధర్మాసనం ఆదేశించింది.మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ముందస్తు బెయిల్ కోరుతూ వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ధర్మాసనం ముందస్తు బెయిల్‌పై జస్టిస్ జేబీ. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ విచారణ జరిపింది. ఈ క్రమంలో మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, తదుపరి విచారణ వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఇదే సమయంలో, మద్యం అమ్మకాల విషయంలో ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఇక, పిటిషన్‌పై మిథున్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.ఇదిలా ఉండగా, అంతకుముందు.. మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని ఏపీ సీఐడీ.. ఇటీవలే హైకోర్టుకు చెప్పిన విషయం తెలిసిందే. ఈ ?వ్యవహారానికి సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డిని నిందితుడిగా తాము పేర్కొనలేదని కోర్టుకు ఏపీ సీఐడీ తెలిపింది. దీంతో, మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇది జరిగిన మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయి. మిథున్ రెడ్డి అరెస్ట్ కోసం ప్లాన్ చేస్తున్నాయి. దీంతో, మిథున్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఇక, మద్యం వ్యవహారంలో ఆది నుంచీ ఏపీ సీఐడీ పోలీసుల తీరు వివాదాస్పదంగానే ఉంది. ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో రాజకీయ వేధింపులు, కక్షసాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. వ్యక్తులను బెదిరించి సీఐడీ తప్పుడు వాంగ్మూలాలు తీసుకుంది. తప్పుడు వాంగ్మూలాల్లో తమకు కావాల్సిన వారి పేర్లను చెప్పించారు సీఐడీ అధికారులు. ఈ క్రమంలో తప్పుడు వాంగ్మూలాల ఆధారంగా వారి అరెస్టుకు ముందడుగులు వేస్తున్నారు. అలాగే, తప్పుడు వాంగ్మూలాల్లో పేర్కొన్న వ్యక్తుల ఇళ్లలో సీఐడీ సోదాలు చేసింది. నిన్న హైదరాబాద్‌లో పలువురి ఇళ్లల్లో సోదాలు కొనసాగాయి. ఈ సోదాల సందర్భంగా ఇళ్లల్లో ఉన్న మహిళలను బెదిరింపులకు గురిచేసినట్టు సమాచారం. పోలీస్ స్టేషన్లకు రప్పిస్తామంటూ మహిళలకు వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

# ఆ ఇద్దరి వల్లే టీ.కేబినెట్ విస్తరణకు బ్రేక్!

మొదటి పేజీ తరువాయి




కాంగ్రెస్ అధిష్టానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందన్నారు. కొందరి పేర్లు ఖరారయ్యాయంటూ చెప్పారు. అయితే అలా జరిగిన ప్రచారమే విస్తరణకు బ్రేక్ వేసిందని తాజాగా చెబుతున్నారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వల్లే విస్తరణ ప్రక్రియ నిలిచిపోయిందని టాక్ వినిపిస్తోంది. / శ్రుతికి దారుణ అవమానం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సుమారు 15 నెలలు కావస్తోంది. మంత్రివర్గంలో మొత్తం 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం సీఎంతో కలిపి 12 మంది ఉన్నారు. ఇంకా ఆరుగురికి మంత్రిగా చాన్స్ ఇవ్వొచ్చు. అయితే రకరకాల కారణాలతో ఈ ఆరు ఖాళీలను తొలుత పెండింగులో పెట్టారు. రేవంత్ ప్రమాణం చేసిన నెల రోజుల్లోనూ ఈ ఆరు ఖాళీలు భర్తీ చేస్తారని అప్పట్లో చెప్పారు. అయితే వివిధ కారణాలతో నెల రోజులు కాస్త అనేక వాయిదాలు పడుతూ 15 నెలలు గడిచింది. ఇప్పుడు కూడా అప్పుడు, ఇప్పుడు అంటున్నారే కానీ, ఎప్పుడో చెప్పడం లేదు. దీంతో మంత్రి పదవులను ఆశిస్తున్నవారు ఉసూరు మంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటం, మంత్రివర్గంలో పలు జిల్లాలు, కులాలు, మతాల వారికి ప్రాతినిధ్యం లేకపోవడంతో ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలలో విస్తరణ చేపట్టాలని కాంగ్రెస్ అధిష్టానం భావించింది. గత నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర సీనియర్లను ఢిల్లీకి పిలిపించి చర్చలు జరిపింది. ఈ క్రమంలో ఏప్రిల్ 2న మంత్రి వర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందని ప్రచారం జరిగింది. ఆ ముహూర్తం మీరిపోయింది కానీ, మంత్రివర్గ విస్తరణ మాత్రం ఊసులేకపోయింది. దీనికి ప్రధాన కారణం కాబోయే మంత్రులు అంటూ కొందరి పేర్లు ప్రచారంలోకి రావడం, వారి పేర్లపై పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం కావడమేనంటున్నారు.

మంత్రివర్గంలో ఆరు ఖాళీలు ఉండగా, ఈ సారికి నాలుగు భర్తీ చేయాలని భావించారని అంటున్నారు. ఇందులో రెండు పదవులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు ఇస్తున్నారంటూ ప్రచారం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆ ఇద్దరికి ఇతర శాసనసభ్యులు అభినందనలు చెప్పడంతో వారికి మంత్రి బెర్తులు ఖరారయ్యారని అంతా అనుకున్నారు. అయితే వీరి పేర్లపై పార్టీలో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతోనే విస్తరణకు ఫుల్ స్టాప్ పడిందని అంటున్నారు. ప్రధానంగా రాజగోపాల్ రెడ్డి సోదరుడు ఇప్పటికే మంత్రిగా ఉండటం, గడ్డం వివేక్ ఇంట్లో మూడు పదవులు ఉండటంతో అన్ని అవకాశాలు వారికే ఇస్తారా? అనే ప్రశ్న తలెత్తిందంటున్నారు. ఎన్నికలకు ముందు మంత్రి పదవిని ఇస్తామనే హామీతోనే ఆ ఇద్దరిని పార్టీలో చేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కేడర్ అడ్డం తిరగడంతో అధిష్టానం అడకత్తెరలో పడిపోతోందంటున్నారు. అంతేకాకుండా వీరికి పదవులిస్తే సామాజికంగానూ విమర్శలు తలెత్తే అవకాశం ఉందనే భయం పార్టీలో కనిపిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం మంత్రివర్గంలో రెడ్డి సామాజికవర్గం వారు అధికంగానే ఉన్నారు. అంతేకాకుండా కొత్తగా మంత్రి అవకాశం ఇవ్వాల్సినవారిలోనూ కొందరు రెడ్డి నేతల పేర్లు వినిపిస్తున్నాయి. దీంతో ఈ సారికి రాజగోపాల్ రెడ్డిని పక్కనపెట్టాలని అధిష్టానానికి సూచనలు వస్తున్నాయంటున్నారు. అదేవిధంగా తెలంగాణలో మాదిగ సామాజికవర్గం ఎక్కువ. కానీ, మంత్రివర్గంలో మాల సామాజికవర్గం నేతలకే ప్రస్తుతం మంత్రి పదవులు ఉన్నాయి. కొత్తగా మళ్లీ మాల సామాజికవర్గానికి చెందిన వివేక్ కు పదవి ఇవ్వడంపైనా అభ్యంతరం వ్యక్తమవుతోందంటున్నారు. దీంతో ఈ ఇద్దరి నేతల వల్ల మంత్రి వర్గ విస్తరణకు బ్రేకులు పడ్డాయంటున్నారు. సీనియర్లు అయిన రాజగోపాల్, వివేక్ కు నచ్చజెప్పిన తర్వాతే ఈ విషయంలో ముందుకు వెళ్లాలని పార్టీ భావిస్తోందంటున్నారు.

# ముద్రా యోజనకు పదేళ్లు... మహిళలతో మోదీ భేటీ

2019 వరకు ఇంటికే పరిమితం అయ్యాను. ఆ ఏడాదే జనపనార సంచుల వ్యాపారం ప్రారంభించాను. దీనికోసం ప్రాంతీయ శిక్షణా కేంద్రంలో పదమూడురోజులపాటు శిక్షణ తీసుకున్నాను. ముద్రా యోజన కింద కెనరా బ్యాంకు ద్వారా రూ.2 లక్షల రుణం తీసుకున్నాను. బ్యాంకు రుణ మంజూరు కోసం ఎటువంటి పూచీకత్తూ అడగలేదు. రుణ వాయిదాలను సక్రమంగా చెల్లించడంతో 2022లో కెనరా బ్యాంక్ అదనంగా రూ.9.5 లక్షలు మంజూరు చేసింది. ఆ డబ్బులతో నా వ్యాపారాన్ని మరింతగా విస్తరించాను." ప్రధాని మోదీకి ఆమె తెలిపారు. 'మీ వద్ద ఎంతమంది పనిచేస్తున్నార'ని ప్రధాని ఆరా తీశారు. ప్రస్తుతం తన కింద 15 మంది పనిచేస్తున్నారని ఆమె బదులిచ్చారు. కాగా, దశాబ్ద కాలంలో రూ. 33 లక్షల కోట్లను రుణాలరూపంలో ముద్రా లబ్ధిదారులకు ఇచ్చినట్టు ప్రధాని తెలిపారు. "ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించేస్థాయికి యువతను ఎదిగించడం ముద్రా రుణాల లక్ష్యం. పారిశ్రామిక, వ్యాపార స్ఫూర్తిని మహిళల్లో నింపాలనేది మా ప్రయత్నం. నిర్లక్ష్యానికి గురైనవారికి ఆర్థిక చేయూతను అందించాం. వారికి ఉన్న అనేక కలలను నిజం చేశాం." అని మోదీ వివరించారు.

ఈ పథకం నుంచి మహిళలు ఏ మేరకు లబ్ధి పొందారనేది నేరుగానే తెలుసుకుంటానని చెప్పారు. తలుచుకుంటే భారతీయులకు అసాధ్యం అనేది లేదనేది ముద్రా పథకం రుజువు చేసిందని 'ఎక్స్' ఖాతాలో ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ పథకం నుంచి మహిళల్లో 70 శాతం మంది లబ్ధి పొందారని,



అందులోనూ ఎస్సీ,ఎస్టీ, ఓబీసీలు అధికంగా ప్రయోజనం పొందారని ఆయన వివరించారు. కాగా, వ్యక్తిగత రుణ సంస్థలైన షెడ్యూలింగ్ కమర్షియల్ బ్యాంకులు (ఎస్‌సీబీలు), రీజినల్ రూరల్ బ్యాంకులు (ఆర్ఆర్‌బీలు), నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్ఎఫ్‌సీలు), మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూట్‌లు (ఎమ్ఎఫ్ఐలు) ముద్రా రుణాలను సమకూర్చుతున్నాయి. తయారీ, వాణిజ్యం, సేవలు, వ్యవసాయ సంబంధ కార్యకలాపాలు, చిన్న వ్యాపారాలు.. ఇలా ఏదో ఒక పని చేస్తున్నవారికి చేయూతను అందిస్తున్నాయి. కాగా, నిజంగానే నారీశక్తిని ముద్రా రుణాలు శక్తివంతం చేశాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కాగా, ముద్రా రుణాలను నాలుగు కేటగిరీల్లో మంజూరు చేస్తారు. శిశు కేటగిరీలో రూ.50 వేలు, కిశోర రూ.50వేలు-రూ.ఐదులక్షలు,, తరుణ రూ. ఐదు లక్షలు-రూ.పదిలక్షలు అందిస్తారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినవారికోసం తరుణ ప్లస్ కేటగిరీని సృష్టించారు. వీరికి రూ. 20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నారు.

# మత సంస్థలపై బీజేపీ పెత్తనం

వక్ఫ్ బిల్లును ముందుకు తెచ్చిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. విజయవాడలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ ఆస్తులపైనా బీజేపీ కన్నేసిందని, దేవాలయ భూములపైనా నిఘా ఉంచిందని ఆరోపించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ఏ మత సంస్థలైనా తమ వ్యవహారాలు వారే స్వయంగా వ్యవహరించుకునేలా స్వేచ్ఛ ఉందని, దానికి విరుద్ధంగా వాటిపై పెత్తనం చెలాయించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. బీజేపీతో దేశానికి పెను ప్రమాదం ఉందని విమర్శించారు. మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై పెద్దఎత్తున ఆందోళనలకు సీపీఐ సిద్ధమైందని చెప్పారు. ఈ నెల 13న విజయవాడలో నిర్వహించనున్న సదస్సుకు ప్రముఖ నాయకులు హాజరుకానున్నట్టు తెలిపారు. వక్ఫ్ బిల్లును సమర్థిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చేసిన వ్యాఖ్యలు, పేద ముస్లింల అభివృద్ధి కోసమే ఈ బిల్లు తెచ్చినట్టు పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన 11ఏళ్లలో దేశానికి, హిందువులకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి స్వయం సమృద్ధి రాజధాని అంటూ గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు రూ.62వేల కోట్లు అప్పులు తెస్తుండటంపై చర్చ జరగాలని రామకృష్ణ పేర్కొన్నారు. ఈ అప్పులపై సీఎం శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిల పక్షంతో సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి అందించేందుకు సహాయం చేయడానికి వక్ఫ్ బోర్డులు చట్టబద్ధంగా పనిచేస్తాయని తెలిపారు. బీజేపీ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. వక్ఫ్ బోర్డులు నిర్వహిస్తున్న వారు దానిని నిబంధలన ప్రకారం నిర్వహించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని నొక్కి చెప్పారు.వక్ఫ్ బోర్డు ఆస్తులు, నిధులను ముస్లింలకు విద్యను ప్రోత్సహించడానికి, ఉపాధి అవకాశాలను అందించడానికి అంకితం చేయాలన్నారు. తుర్కియే సహా అనేక ఇతర ముస్లిం దేశాల ప్రభుత్వాలు కూడా అక్కడి వక్ఫ్ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకున్నాయన్నారు. 'వక్ఫ్ బోర్డును నడుపుతున్న వారు నిబంధనల ప్రకారం పనిచేయాలని మాత్రమే ప్రభుత్వం చెబుతోంది. అంతేగానీ వక్ఫ్ బోర్డును నియంత్రించాలనుకోవడం లేదు. దీన్ని నిర్వహించే వ్యక్తులు చట్ట పరిధిలో పనిచేస్తారని, నియమాలను పాటిస్తున్నారని నిర్ధారించుకోవడమే మా లక్ష్యం' అని వ్యాఖ్యానించారు.వక్ఫ్ బోర్డులను నియంత్రించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జె.పి.నడ్డా స్పష్టంచేశారు. వక్ఫ్ బోర్డులు చట్ట పరిధిలోనే పని చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆయా బోర్డుల ఆస్తులు విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం ఉపయోగపడాలని, తద్వారా ముస్లిం వర్గానికి మేలు జరగాలని చెప్పారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జె.పి.నడ్డా పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టర్కీతోపాటు చాలా దేశాల్లో వక్ఫ్ బోర్డుల ఆస్తులను అక్కడి ప్రభుత్వాలు నియంత్రణలోకి తీసుకున్నాయని గుర్తుచేశారు.

# 'తోలు తీస్తా, తాట తీస్తా అంటాడు.. ఊళ్లో మాత్రం ఉండడు'

మద్యం మాత్రం విచ్చలవిడిగా సరఫరా అవుతుందని మండిపడ్డారు. ఈరోజు(సోమవారం) తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి పేర్ని నాని మాట్లాడుతూ.. ' వైఎస్సార్ సీపీ దిగిపోయే నాటికి గోదాంల్లో ఉన్న మద్యాన్ని టీడీపీ ప్రభుత్వం అమ్మింది. గోదాంల్లో ఉన్న మద్యాన్ని ఎందుకు టెస్టులు చేయించలేదు. వైఎస్సార్ సీపీ హయాంలో మద్యంపై ఆరోపణలు చేసిన మీరు ఆ డిస్టరీలను ఎందుకు రద్దు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటైనా డిస్టలరీను రద్దు చేసిందా?' అని ప్రశ్నించారు పేర్ని నాని. ఇంకా ఆయన ఏమన్నారంటే..'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే వైఎస్సార్ సీపీకి చెందిన ఆస్తులను ధ్వంసం చేశారు. కేరళ, బెంగళూరు మద్యం ఏపీలో ఎందుకు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి. కూటమి ప్రభుత్వం మద్యం పాలసీ రెడ్ బుక్ రూల్ ప్రకారమే నడుస్తోందా?. వేలం పాట పట్టుకో.. ఎమ్మెల్యే డబ్బు కొట్టుకో.. బెల్ట్ పెట్టుకో అన్నట్లే ఉంది ఏపీలో పాలన. సూపర్ సిక్స్ హామీల అమలు లేదు కానీ.. మద్యం మాత్రం యథేచ్ఛగా సరఫరా అవుతుంది. బెల్ట్ షాపులుంటే తోలుతీస్తానన్న సీఎం.. మద్యం ఆఖరికి బడ్డీ కొట్టుల్లో దొరుకుతున్నా మాట్లాడటం లేదు ఎందుకు?. శుక్రవారం మధ్యాహ్నం డిఫ్యాక్ట్ సీఎం(లోకేష్ ఉద్దేశిస్తూ) ఏపీలో ఉండడు' అని విమర్శించారు.

కూటమి పాలనలో మద్యం ఏరులై పారుతోంది

కొన్నిసార్లు అపరిచితుడు.. మరొకసారి దశావతారాలు

పవన్ కళ్యాణ్ ని చూస్తే అపరిచితుడిలా కనిపిస్తాడు.. కొన్నిసార్లు దశావతారాల్లో కనిపిస్తాడు.తోలు తీస్తా.. తాట తీస్తా అంటాడు. ఊళ్లో మాత్రం ఉండడు.. సమీక్షలు రాడు.. క్యాబినెట్ మీటింగ్ లకు రాడు. కుప్పం, మంగళగిరి, పిఠాపురం నియోజకవర్గాల్లో మద్యం ఏరులై పారుతోంది. ఈ మూడు నియోజవర్గాల్లో మద్యం విచ్చలవిడిగా దొరకుతోంది. బడ్డీ కొట్టులోని ఫ్రిజ్ లో మద్యం ఉంటుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చురాష్ట్రాన్ని పొడిచేస్తామంటారు.. ఈ ముగ్గురు.. కానీ వీళ్ల నియోజకవర్గాల్లోని మద్యం ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. ఇది రాష్ట్రంలో పరిస్థితి' అంటూ పేర్ని నాని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వరుసగా ఐదేళ్లు మదం పాలసీపై చంద్రబాబు, పవన్ విషంకక్కారు. చంద్రబాబు,పవన్,లోకేష్ బూటకపు ఆరోపణలతో తప్పుడు ప్రచారం చేశారు. గడచిన 10 నెలలుగా అదే మద్యాన్ని గ్రామాల్లో ఏరులైపారిస్తున్నారు, గ్రామాల్లో పచ్చచొక్కాలు మద్యాన్ని పాడికుండలా మార్చుకున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్తీమద్యాన్ని అమ్ముతోందని విషపు ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మద్యం నిల్వలను ఈ ప్రభుత్వం రాగానే అమ్ముకుంది. కల్తీమద్యం అయినప్పుడు మీరెందుకు అమ్ముకున్నారు' అని నిలదీశారు.ఇది కూడా తిరుపతి లడ్డూ కల్తీ మాదిరి తప్పుడు ప్రచారమేనా లడ్డూలో పంది కొవ్వు కలిపారని చేసిన తప్పుడు ప్రచారం లాంటిదేనా?, అధికారంలోకి రాగానే ఆస్తులు ధ్వంసం చేశారు... తగలబెట్టారు...దాడులు చేశారు.

# పోలీసులను బట్టలూడదీసి కొడతాం

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యూనిఫామ్ ఊడదీసి ఉద్యోగాలు లేకుండా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి కొమ్ముకాస్తూ వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. లింగమయ్య కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారిపోయాయని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో టీడీపీకి భంగపాటు కలిగిందని... 50 చోట్ల ఎన్నికలు జరిగితే 39 స్థానాల్లో వైసీపీ గెలుపొందిందని చెప్పారు. టీడీపీకి బలం లేకపోయినా ఎన్నికల్లో నిలుస్తోందని విమర్శించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. సీఎంగా ఉన్నాననే అహంకారంతో చంద్రబాబు ఉన్నారని... నియంతలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారని జగన్ మండిపడ్డారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగం సురేశ్ పై తప్పుడు కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలేనని చెప్పారు.

బాబుకు ఊడిగం చేసేవాళ్లకు ఇదే నా హెచ్చరిక: వైఎస్ జగన్

ఏపీలో ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని.. లింగమయ్య ఘటనే అందుకు ఉదాహరణ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాపిరెడ్డిపల్లిలో టీడీపీ ఫ్యాక్షన్ రాజకీయానికి బలైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని



పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "పిన్నెల్లి రామకృష్ణపై కుట్రపూరితంగా కేసులు పెట్టి వేధించారు. పోసాని కృష్ణమురళిపై 18 అక్రమ కేసులు బనాయించి తీవ్రంగా వేధించారు. నందిగం సురేష్‌పై తప్పుడు కేసులు పెట్టి 145 రోజులు జైల్లో ఉంచారు. ఇవన్నీ ప్రభుత్వం, పోలీసులు కలిసి చేస్తున్న నేరాలే... చంద్రబాబు మంచి అనేది నేర్చుకోవాలి. సూపర్ సిక్స్ హామీలపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు దౌర్జన్యకాండకు ప్రజలే బుద్ధి చెప్తారు.

బాబు మెప్పుకోసం కొందరు పోలీసులు పని చేస్తున్నారు. టోపీలపై ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా బాబుకు వాచ్‌మెన్‌లా పని చేస్తున్న పోలీసులకు చెబుతున్నా. ఎల్లకాలం చంద్రబాబు పాలన కొనసాగదు. తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టం. బాబుకు ఊడిగం చేసేవారికి శిక్ష తప్పదు. యూనిఫాం తీయించి చట్టం ముందు నిలబెడతాం" అని వైఎస్ జగన్ ఘాటుగానే హెచ్చరించారు.

# ఆర్థిక అణు యుద్ధం 2025




(శుభోదయం న్యూస్) : 2020 సంవత్సరంలో కరోనా తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ను అస్థిర పరిచిన రెండు పెద్ద దేశాలు అమెరికా మరియు చైనా ఈ సారి కరోనా తో కాకుండా డబ్బుతో కొత్త రకమైన యుద్ధానికి ప్రపంచాని శాసించడటంతో ప్రపంచ మార్కెట్లు ప్రభావం చూపుతున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అస్థిరపరిచే ద్రవ్య, వాణిజ్యం మరియు సైబర్-ఆర్థిక వ్యూహాలను దేశాలు విడగొతున్నటు చేసే యుద్ధం "ఆర్థిక అణు యుద్ధం"- ఇప్పుడు ఆర్థిక చర్చల్లో ముందంజలో ఉంది ఆనడటం లో ఎటువంటి సందేహం లేదు.

### ఆర్థిక అణు యుద్ధం అంటే ఏమిటి?

ఆర్థిక అణు యుద్ధం అనేది ప్రత్యర్థి ఆర్థిక వ్యవస్థలను కుంగదీయడానికి ఉద్దేశించిన సామూహిక ఆంక్షలు, ఆస్తుల స్తంభనలు, కరెన్సీ విలువ తగ్గింపులు మరియు సెంట్రల్ బ్యాంక్ జోక్యాలు వంటి ప్రపంచ శక్తుల మధ్య తీవ్ర ఆర్థిక చర్యలను అమలు చేయడాన్ని సూచిస్తుంది. ప్రధాన గ్లోబల్ బ్లాక్‌ల మధ్య ప్రతీకార ఆంక్షల శ్రేణి ద్వారా ప్రేరేపించబడిన ప్రస్తుత ఉద్రిక్తతలు దౌత్య సంబంధాలను దెబ్బతీయడమే కాకుండా సరిహద్దుల అంతటా ద్రవ్యోల్బణం యొక్క భయాలను కూడా రేకెత్తించాయి. ఆర్థిక అణు యుద్ధంలో ద్రవ్యోల్బణం అత్యంత తక్షణ మరియు కనిపించే ప్రమాదాలలో ఒకటి అని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. సప్లై చైన్ విచ్ఛిన్నం కావడం మరియు దిగుమతి-ఎగుమతి ఖర్చులు విపరీతంగా పెరగడంతో, ఆహారం, ఇంధనం మరియు ముడిసరుకు వంటి నిత్యావసరాల ధరలు పెరగడం ప్రారంభిస్తాయి. సాంప్రదాయ ద్రవ్యోల్బణం ఒక ప్రాంతం లేదా రంగానికి పరిమితం కాకుండా, ఈ దృగ్విషయం ఖండాంతరం పాకుతుంది. ప్రతిష్టంభన కొనసాగితే "సింక్రొనైజ్డ్ ఇన్ఫ్లేషన్ వేవ్" గురించి ప్రపంచ బ్యాంక్ ఇటీవల ఒక ప్రత్యేక బులెటిన్ హెచ్చరికను జారీ చేసింది. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు ముఖ్యంగా హాని కలిగిస్తాయి. ఆహారం మరియు ఇంధనం కోసం దిగుమతులపై ఆధారపడే దేశాలు ఇప్పటికే నెలవారీ ద్రవ్యోల్బణం రెండంకెలకు చేరుకుంటున్నాయి. నిపుణులు ద్రవ్య విధాన సాధనాల రీకాలిబ్రేషన్‌ను కోరుతున్నారు. వృద్ధి మరియు ద్రవ్యోల్బణం మధ్య ఇప్పటికే ఒక బిగుతుగా నడుస్తున్న సెంట్రల్ బ్యాంకులు కష్టతరమైన నిర్ణయాలకు బలవంతం చేయబడుతున్నాయి-వడ్డీ రేట్లు పెంచడం ద్రవ్యోల్బణాన్ని అరికట్టవచ్చు కానీ మాంద్యంను ప్రేరేపించే ప్రమాదం ఉంది. ఆర్థిక చరిత్రకారుడైన కెన్నెత్ మోరెల్ ఇలా చెప్పారు, "ఇది తయారీలో ఒక స్టాగ్‌ఫ్లేషనరీ ట్రాప్. మనము ఆర్థిక పరస్పర ఆధారపడటం యొక్క చీకటి కోణాన్ని చూస్తున్నాము." ప్రపంచ నాయకులు చర్చల కోసం పిలుపునిస్తుండగా, మార్కెట్లు గందరగోళంగా ఉన్నాయి. ఆర్థిక అణు యుద్ధాలు తక్షణ భౌతిక వినాశనానికి కారణం కాకపోవచ్చు, కానీ ద్రవ్యోల్బణం, ఉపాధి మరియు పేదరికంపై వాటి దీర్ఘకాలిక ప్రభావం సమానంగా వినాశకరమైనది. ప్రపంచ సమాజం ఆర్థిక ఆయుధాలపై ఆధారపడటం గురించి పునరాలోచించవలసి ఉంటుంది

**(రచయిత : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్, హైదరాబాద్)**

## కల్తీ కల్లు తాగి అస్వస్థతకు గురైన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం, కాసుల



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. ఏప్రిల్ 07 తేదీ సోమవారం రోజు నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురై బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు పోచారం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఎక్సైజ్, రెవెన్యూ, పోలీసు అధికారులుమీడియా సమావేశంలో పోచారం మాట్లాడుతూ నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో నిన్న కల్తీ కల్లు తాగి అస్వస్థతకి గురయ్యారు. వారిని ఎక్సైజ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో బాన్సువాడ లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి మరియు సిబ్బంది వెంటనే



స్పందించి మెరుగైన వైద్యం అందించారు. అస్వస్థతకు గురైన దాదాపు 60 మందికి ఎవరికి ప్రాణాపాయం లేదు, కొంత మంది క్షతగాత్రులను వైద్య అవసర నిమిత్తం నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఆసుపత్రులకు తరలించారు. ఎటువంటి ఒత్తిడులకు లోనవ్వకుండా కల్తీ కల్లు తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు ఆదేశించారు.

### : పెంచిన వంట గ్యాస్ ధరల తగ్గింపుకై

## ప్రజా ఉద్యమం నిర్వహిస్తాం

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు







కోదాడ, ఏప్రిల్ 8 (శుభోదయం న్యూస్): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేనట్లయితే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణం రంగా థియేటర్ చౌరస్తాలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ సామాన్యులపై రోజురోజుకు వంట గ్యాస్ ధరలు పెంచుతూ పేద మధ్యతరగతి రైతులపై మోయలేని భారాన్ని మోపుతుందని వారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ కింద 500 రూపాయలు సామాన్యుడు బ్యాంకు ఖాతాలో పడతాయని ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేసిన ప్రభుత్వాలు నేటికీ 18 నెలలైనా ఆ వాగ్దానం అమలు చేయలేక పోగ తిరిగి గ్యాస్ ధరలు పెంచుతూ ప్రజలనుమోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ సీట్లు భారీగా పెంచుకొని పార్లమెంట్లో ఆధిపత్యంతో బిజెపి తన రాజకీయ ఎజెండాను అమలు చేయాలని చూస్తుందని, ఇట్లాంటి రాజకీయాలను ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజల పక్షాన సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు చేస్తుందని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు కలకొండ గురువయ్య ఒట్టే యాదగిరి గోవింద కృష్ణ ఆర్ విజయ్ జి శ్రీను ఎస్ కే సైదా జానీ పాషా బాబు వి శ్రీనివాస్ ఎం గురవయ్య ఏ రవి లక్ష్మణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ

### చిత్ర ప్రదర్శనకు చిప్పకుర్తి శ్రీనివాస్ చిత్రం ఎంపిక...





మంచిర్యాల జిల్లా శుభోదయం న్యూస్: జనవరి 25, 26 తేదీలలో ప్రముఖ చిత్రకారుడు , శిల్పి ఏలూరి శేషబ్రహ్మం కాకతీయ శిల్ప సంపద గురించి తెలుసుకోవడానికి నిర్వహించిన కాకతీయ టెంపుల్ స్కెచింగ్ స్టడీ టూర్ లో సుమారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 60 మంది ఆర్టిస్టులు పాల్గొనగా, వారు వేసిన వందల చిత్రాల నుండి ఎంపిక కాబడిన చిత్రాలతో ఈ నెల 12 నుండి 14 తేదీల వరకు హైదరాబాద్ మాదాపూర్ లోని తెలంగాణ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వాహకులు గొప్ప ప్రదర్శన ఏర్పాటు చేయబోతున్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన చిత్రకారుడు చిప్పకుర్తి ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ చిప్పకుర్తి శ్రీనివాస్ వేసిన చిత్రం హైద్రాబాద్ లో జరిగే ప్రదర్శనకు ఎంపిక అయింది. ఆయన వేసిన చిత్రం మూడు రోజుల పాటు ప్రదర్శనలో ఉంచనున్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ గడ్డ మీద పుట్టిన నాకు కాకతీయ శిల్ప సంపదపై ఉన్న అభిమానానికి నేను వేసిన చిత్రం ఎంపిక కావడం నాకు గర్వకారణం అని తన సంతోషాన్ని మీడియా తో పంచుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు...

## రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్ర స్థాపనకు....

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి అభినందనలు తెలిపిన టీజీ జెన్కో ఉద్యోగులు



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో మంగళవారం రోజున ఉదయం స్థానిక గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీజీ జెన్కో (తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ) ఉద్యోగులు రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ ని




మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రామగుండంలో 800 మెగావాట్ల కొత్త విద్యుత్ కేంద్రాన్ని స్థాపించేందుకు తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టు రామగుండం ప్రాంత అభివృద్ధికి, రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఎంతో మేలు చేస్తుందని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ జెన్కో లో పనిచేస్తున్న పలువురు సీనియర్ ఇంజినీర్లు, సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ అవసరం ఎంతగానో ఉంది. రామగుండంలో ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, అలాగే విద్యుత్ రంగంలో నూతన మైలురాయి అవుతుంది, విద్యుత్ కేంద్ర స్థాపనకు కృషి చేసిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామగుండం ప్రజల పక్షాన కృతజ్ఞతలు' అని తెలిపారు. ఇంత పెద్ద ప్రాజెక్టును రామగుండంలో ఏర్పాటు చేయడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. శాశ్వతంగా విద్యుత్ సమస్యలకు ఇది పరిష్కారం కావచ్చని అభిప్రాయపడ్డారు.

## నిరాశ్రయుడైన మిత్రునికి గృహ నిర్మాణానికై ఆర్థిక సాయం అందించిన అనంతుల రవి గుప్త



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మద్దుల రాకేష్ అను వ్యక్తి ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబీకుడు తన కుటుంబాన్ని పోషించడానికి ఆటో నడుపుతూ తన జీవనాన్ని కొనసాగిస్తూ ఉండే తనకు సొంత ఇల్లు నిర్మించుకోవాలని తనకంటూ ఓ ఆశ్రయం ఉండాలని తన కుటుంబానికి అంటూ ఒక నీడ ఉండాలని ఆశపడే తనకు కాలం కక్ష కట్టినట్టు తన ఆటో సర్వీస్ కి తగినంత పని లేకపోవడంతో తన ఆర్థిక పరిస్థితి మరింతగా చిక్కుల్లోకి పడిపోయింది.. తన పరిస్థితి గురించి తెలుసుకున్న అనంతుల రవి గుప్త తనకు తెలిసిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో సొంత ఇల్లు నిర్మించుకోలేకపోతున్నాడని ఓ మిత్రుడిగా తన వంతుగా ఎలాగైనా రాకేష్ గృహ నిర్మాణానికి సహాయం అందించాలని వాళ్ల కుటుంబానికి ఏదో ఒక విధంగా ఒక శ్రేయోభిలాషిగా భరోసాగా నిలబడాలనే గొప్ప లక్ష్యంతో రవి గుప్తా వారికి 8000 విలువ చేసె సిమెంట్ ఫోల్స్ తనవంతుగా వారికి సహకారంగా అందించి తన మంచితనాన్ని చాటుకున్నారు. తన అందించిన సహకారానికి ఆర్థిక సహాయానికి రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 37వ డివిజన్లో సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం

### యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 37వ డివిజన్ పరిధిలో స్థానిక శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో ఈ రోజు అనగా తేదీ 08.04.2025 రోజున యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాహ్మకంగా చేపట్టిన కార్యక్రమలో భాగంగా అర్హులకు సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు నాణ్యమైన ఆహార ధాన్యాన్ని అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ఈ పథకం రూపొందించబడింది.



రామగుండం ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత. ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా మేలు జరగాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో విశ్వాసం పెరిగిందని, ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు నిజంగా వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. అనంతరం నాయకులందరూ స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి , కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ , మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి , పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, తాజా మాజీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత, కొమ్ము వేణు సీనియర్ నాయకులు నాయిని ఓదెలు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నజీముద్దీన్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేంటం ఉదయ్ రాజ్ , లారీ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు బూర్ల శ్రీనివాస్, బొంతల లచ్చన, అబ్బు , బిల్ల కొమురన్న, పబ్బతి లక్ష్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి




రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) : ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్ బి ఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ 2.00 లక్షల చెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు, ఆర్ పి లు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయినప్పటికీ బీమా సొమ్ము ఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు . ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ 2 లక్షల భీమా తో పాటు మరో రూ 20 అదనంగా చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ,సిబ్బంది వసుధ, శంకర్, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మంథని లింగయ్య , రాయమల్లు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ లో లింగాపూర్ గ్రామ పంచాయతీ విలీనం వద్దు ఎమ్మెల్యేని కలిసిన గ్రామ మహిళలు

లింగాపూర్ గ్రామ ప్రజలకు నేను ఎప్పటికీ అండగా ఉంటా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్) : అంతర్గాం మండలంలో లింగాపూర్ గ్రామపంచాయతీ ని రామగుండం కార్పొరేషన్ లో విలీనం చేస్తే 450 మందికి పైగా కూలీలకు ఉపాధి హామీ కూలి కోల్పోడమే కాకుండా ఆ కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఎదురుకానుంది ఇప్పటికే సింగరేణికి ఓసి - 4 నిర్మాణానికి బంగారు పంటలు పండే వ్యవసాయ భూములు ఇచ్చి ధనిక మధ్య చిన్నచితక రైతు కుటుంబాలన్నీ దినసరి కూలీలుగా మారాయి సింగరేణి సైతం వ్యవసాయ భూములు తీసుకొని ఉద్యోగం ఉపాధి కల్పించకపోవడంతోలింగాపూర్ గ్రామ మెజార్టీ కుటుంబాలు దినసరి కూలి పైనే ఆధారపవలసిన దుస్థితి దాపురించింది అయితే ఉపాధి హామీ పథకం ఈ గ్రామ కూలీలకు కడుపు కింత అన్నం పెట్టే మార్గం చూపడంతో కొంత ఉపశమనం పొందారు. గతంలో రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ తన పదవీకాలంలో రామగుండం మున్సిపల్ లో గ్రామ పంచాయతీని విలీనం చేసే ప్రయత్నం చేశారు. తదనంతరం రామగుండం ఎమ్మెల్యేగా పదవిలోకి వచ్చిన కోరు కంటి చందర్ కార్పొరేషన్ లో విలీన లింగాపూర్ పంచాయతీని విలీనం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఇప్పుడులింగాపూర్ గ్రామపంచాయతీని రామగుండం కార్పొరేషన్ లో విలీనం అనే తంతు ముందుకు రావడంతో లింగాపూర్ గ్రామ ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఫలితంగా గ్రామ ప్రజలంతా ఖచ్చితంగా రామగుండం కార్పొరేషన్ లో లింగాపురం వద్దు అంటూ పంచాయతీ గానే కొనసాగించాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఏకగ్రీవ తీర్మానాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ వద్దకు గ్రామ మహిళలు ప్రజలంతా వెళ్లి రామగుండం కార్పొరేషన్ లో లింగాపూర్ గ్రామ పంచాయతీని విలీనం చేయవద్దు ఉపాధిహామీ తో వచ్చే కడుపు నింపే కూలి డబ్బులను పోగొట్టవద్దని వేడుకున్నారు లింగాపూర్ గ్రామపంచాయతీ ని కార్పొరేషన్ లో కలపవద్దని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కు వినతి పత్రం సమర్పించారు. తదనంతరం లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్శనపెళ్ళి శ్రీనివాస్ లీడర్ కె జగన్ మోహన్ రావు గంగారపు వెంకటేష్ కె మల్లేష్ అడిచేర్ల చంద్రమౌళి అభ్యర్థన మేరకు లింగాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఉంచడానికి కృషి చేస్తానని లింగాపూర్ గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మహిళల ఉపాధి హామీ పని కోసం మహిళలను ఇబ్బంది పెట్టకుండా మళ్లీ లింగాపూర్ గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఉంచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లక్ష్మి, ఎనగందుల సంతోష్, అర్షనపెళ్ళి రాజు, కందుల సత్తయ్య, కాసర్ల రవి లింగాపూర్ గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మదిరె గోలిగూడెంకి చెందిన కంచి మల్లయ్య మంగళవారం రోజున మరణించడం జరిగింది. నిరుపేద కుటుంబమైన వారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నక్కల మాధవరెడ్డి 10,000/వేల రూపాయలను గొలిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు 5వేల రూపాయలు, పైళ్ళ శేఖర్ రెడ్డి 5,000/ఐదు రూపాయలను ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, కాసర్ల నరసింహారెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, పడమటి వెంకట్ రెడ్డి,పర్వతం రాజు, బుగ్గ మల్లయ్య, కల్లెం జంగారెడ్డి, బుగ్గ శ్రీనివాస్ బుగ్గ ఉప్పలయ్య, బుగ్గ రవి, దొడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభకు 3 వేల బస్సులు ఆర్టీసీకి బస్సుల కోసం రూ.8 కోట్లు చెల్లింపు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కేటీఆర్ భేటీ నేడు గ్రేటర్ పరిధిలోని నేతలతో సమావేశం త్వరలో నియోజకవర్గాలకు ప్రచార సామగ్రిరజతోత్సవ సభ ఏర్పాట్లు ముమ్మరం..వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే పార్టీ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలవారీగా పార్టీ కీలక నేతలతో వరుస భేటీలు నిర్వహించి అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా జన సమీకరణపై పార్టీ అధినేత కే.చంద్రశేఖర్‌రావు దిశా నిర్దేశం చేశారు.కేసీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సమావేశాలు ఏర్పాటు చేసుకుని జన సమీకరణ ప్రయత్నాలు వేగవంతం చేశారు. గ్రామాలవారీగా లెక్కలు వేసుకుంటూ వాహనాలు సమకూర్చుకుంటున్నారు. సభకు తరలివచ్చే ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల కోసం 3 వేల బస్సులు సమకూర్చాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీకి దరఖాస్తు చేసింది. మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు సోమవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిశారు. బస్సులకు అద్దె కోసం రూ.8 కోట్ల చెక్కును సజ్జనార్‌కు అందజేశారు.ఉమ్మడి వరంగల్ నేతలతో కేటీఆర్ భేటీఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం నందినగర్ నివాసంలో భేటీ అయ్యారు. జన సమీకరణపై చర్చించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కనీసం రెండున్నర లక్షల మందిని సభకు తరలించాలని సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా ముఖ్య నాయకులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశాలను ఈ నెల 12వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పార్టీ ఇచ్చే ప్రచార సామగ్రిని క్షేత్ర స్థాయికి చేరవేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కోరారు. పార్టీ కండువాలు, జెండాలు, వాల్ పోస్టర్లు తదితర ప్రచార సామగ్రి పంపిణీ త్వరలో ప్రారంభమవుతుందని చెప్పారు. 'స్వరాష్ట్రాన్ని సాధించాం.. సగర్వంగా నిలబెట్టాం'నినాదంతో 'ఛలో వరంగల్'పేరిట రూపొందించిన రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను ఒకటిరెండు రోజుల్లో కేటీఆర్ ఆవిష్కరించనున్నారు.నేడు 'గ్రేటర్'నేతలతో సమావేశంగ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం ఉదయం 10.30కు తెలంగాణ భవన్‌లో జరిగింది మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ భేటీని సమన్వయం చేస్తారు. సభకు గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి జన సమీకరణపై ఈ సమావేశంలో చర్చిస్తారు. గ్రేటర్ పరిధిలోనే బీఆర్ఎస్‌కు ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉండటంతో జన సమీకరణను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

# రామచంద్రు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామానికి చెందిన యువరైతు పాక రామచంద్రు కుటుంబానికి ఐదు లక్షలు రూపాయలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గొర్రెల మేకల పెంపకందారుల సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 18 మంగళవారం అర్ధరాత్రి టేకుల సోమారం గ్రామానికి చెందిన పాక రామచంద్రు గొర్రెల మందపై వీధికుక్కలు దాడి చేసి 23 గొర్రెలు చంపివేశాయి.మరికొన్ని గొర్రెలకు తీవ్ర గాయలైనవి.రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.ఏప్రిల్ 3 గురువారం సాయంత్రం అకాల వర్షంతో పాటు పిడుగుపాటు వల్ల లక్ష రూపాయలు విలువ గల పాడిగేదె చనిపోయింది.20 రోజుల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడంతో బాధిత కుటుంబం మానసికంగా,ఆర్థికంగా చితికిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాక రామచంద్రు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థికంగా చేయూత సహకారం అందించి ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చనిపోయిన జీవాలను గ్రామ పంచాయతీ,పశుసంవర్ధకశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి చనిపోయిన ఒక్కొక్క గొర్రెకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇచ్చి గొర్రెల కాపరులను ఆదుకోవాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గొర్రెల షెడ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.స్థానిక సంస్థల ప్రత్యేక అధికారులు వీధి కుక్కల నియంత్రణ చర్యలు వెంటనే చేపట్టి జీవాలు,పశువులను కాపాడుటకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర గొర్రెల బీమా పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు పది లక్షల రూపాయల చొప్పున ఎక్స్ యగ్రేషియా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,మండల గౌరవ అధ్యక్షుడు చేగూరి నర్సింహ,మాజీ సర్పంచ్ సల్ల అయిలయ్య,మండల కమిటీ సభ్యులు దయ్యాల సత్తయ్య,మంటిపెల్లి వీరయ్య,దోమల సత్తయ్య,ఎరగోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేరమెరిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన.... బిజేపి ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ - దార రాజేశం (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 8: కొమురం భీం (ఆసిఫాబాద్) జిల్లా కేరమెరి మండల కేంద్రంలోని బీసీవాడలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎంపీ గోడం నగేష్ సౌజన్యంతో సీసీ రోడ్డు పనులను బారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ ప్రారంభించారు.... ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలతో కలిగిన రోడ్డు ని నిర్మించడమే లక్ష్యం అని ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నో పథకాలను నేరుగా అందిస్తుంది ప్రజ సమస్య లను తీర్చడంలో బీజేపి ఎల్లప్పుడూ ముందు ఉంటుంది అని అందుకే రాష్ట్రంలో ఎంపీ ఎంఎల్ఏ లను ఆదే విదంగా ఎంఎల్సీ లను గెలుచుకున్నమని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కుడా బీజేపి కే ప్రజలు పట్టం కడుతారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బీజేపి మండల ప్రధాన కార్యదర్శి రంగు శ్రీకాంత్, గ్రామ పటేల్ సోనేరావు, బిజేపీ నాయకులూ సుభాష్, వినేష్, సురేష్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# : ఝూర?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించాలి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ఝూర?ండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగానే మన రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.ఆయన మంగళవారం టి యు జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని,ఈ ప్రభుత్వం వచ్చి కూడా 16 నెలలు దాటిందని నేటి వరకు ఉద్యమకారుల.ఊసే లేదని జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన హెచ్చరించారు.రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్దన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్ చౌటుప్పల్ మండల్ ఉపాధ్యక్షులుగా ఈ పూరి శేఖర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పబ్బు లక్ష్మయ్య,చీమ కండ్ల శ్రీనివాస్ జోగు యాదయ్య నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహావీర హనుమాన్ శోభయాత్ర కరపత్రాలు ఆవిష్కరణ



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 8 (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా సమస్తాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈనెల 12వ తేదీ శనివారం రోజు జరగబోయే హనుమాన్ శోభయాత్ర కరపత్రాలను స్థానిక ఎస్సై జగన్, శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నిర్వాహకులు శ్రీ శంకరానంద స్వామి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సై జగన్, మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శోభయాత్ర జరుపుకోవాలని అన్నారు, శ్రీ అన్నపూర్ణేశ్వరి నిర్వాహకులు శ్రీ శంకరానంద స్వామి మాట్లాడుతూ 12-04-2025 శనివారం ఉదయం తెల్లవారుజామున గం.4-00లకు గ్రామంలో హనుమాన్ దేవాలయంలో అభిషేకాలు జరుపబడును, శనివారం సాయంత్రం గం. 4-00 లకు వీర హనుమాన్ శోభయాత్ర మండలంలోని యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ యొక్క శోభాయాత్రను విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కరపత్రాల దాతగా నిలిచిన గంగాపురం సాయి గౌడ్, మహావీర హనుమాన్ భక్త బృందం తెలంగాణ బిక్షం, ఉప్పల వెంకటేష్, చిలువేరు రమేష్, ఉప్పల రవి, కొండా శ్రీకాంత్, ఉప్పల నాగరాజ, బాలు, శ్రవణ్, ప్రదీప్, కొండ నవీన్, పాశం సాయి, కిరణ్, హనుమాన్ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుని సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేపూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పంచదిన కర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతుండగా వలిగొండ అంబేద్కర్ చౌరస్తాలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మార్కెట్ మాజీ చైర్మన్ పైళ్ళ రాజ వర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ వల్లమల్ల కృష్ణ, సింగిల్ విండోచైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జానీ అఫ్రోజ్, సింగిల్ విండో డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి, మండల నాయకులు సత్యనారాయణ, కొండూరు వెంకటేశం, పైళ్ల మల్లారెడ్డి, ఆకుల వెంకన్న, కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎడవల్లి శాంతి కుమార్, కీసరి రాంరెడ్డి, అయిటి పాముల సత్యనారాయణ, పోలెపాక సత్యనారాయణ, ఢిల్లీ మల్లారెడ్డి, మోటే నరసింహ, మాజీ ఎంపీటీసీ చేగూరి భారతమ్మ గోపాల్, పబ్బు స్వామి, మోతే మల్లేష్,వెంకటేష్, నామాల ఉప్పలయ్య, కాశమల్ల శేఖర్, బుగ్గ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ దార రాజేశం (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 08 : బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో౹తెలంగాణ ఎన్నికలలో హామీ ఇచ్చిన భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన "సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చిత్ర పటాలకు పాలాభిషేక%శీ% చేసిన నాయకులుఈరోజు ఉదయం 10:00 గంటలకి నెన్నెల మండలం నార్వాయి పేట్ గ్రామంలోని "సన్న బియ్యం" పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుండ్ల సోమారం మాజి ఎంపీటీసీ దాగం.రమేష్ డీసీసీ సభ్యులు లావుడ్య.రమేష్, జగమల్ నాయక్, మాజి సర్పంచ్ నానయ్య , రేషన్ డీలర్ దుగుట బాపు, ప్రదీప్,అల్లూరి శ్రీనివాస్, సితనాయక్, లావుడ్య స్వామీ, కేలోత్ రాజు, జరుపుల శ్రీనివాస్, లావుడ్య రాములు, పాత్తే రాము తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ( ఎం) ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 8 (శుభోదయం న్యూస్): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని పుట్టపాక గ్రామంలో నిరుపేద మైనార్టీ కుటుంబానికి చెందిన ఎస్ కె రంజాన్ కుటుంబానికి సిపిఐ(ఎం) పుట్టపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.10 వేల 1 క్వింటాల్ బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి కార్యదర్శి పిట్ట రాములు, పుట్టపాక సీనియర్ నాయకులు దొంతగోని పెద్దలు,మాజీ ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్,గాజుల అంజయ్య,కొంగర మారయ్య,కేసిరెడ్డి యాదవ రెడ్డి,పిట్ట గాలయ్య,రావిరాల మల్లేష్,బోయిన్ మల్లేష్, కేసిరెడ్డి జయమ్మ, సుక్క స్వామి, జోకు మహేష్,నడికుడి నరసింహ,దొంతగాని అమరేందర్,చెరుకు వెంకటేశం,ఐత రాజు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మార్వో హిమబిందు



అనంతగిరి. ఏప్రిల్.08 శుభోదయం న్యూస్: మండల పరిధిలోని శాంతినగర్ అనంతగిరి అమీనాబాద్ గోల్ తండా త్రిపురవరం గ్రామాల్లో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మార్వో హిమబిందు ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరను పొంది ధాన్యం కొనుగోలు కేంద్రాలను



సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారుల మాయమాటలకు మోసపోవద్దని తేమశాతాన్ని పెంచుకొని కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం లక్ష్మి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి కొండపల్లి వాసు, చుండూరు వెంకటేశ్వరరావు దేగ కొండయ్య ముత్తినేని కోటేశ్వరరావు బాబు నాయక్,స్వరూప వెంకట్ రెడ్డి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కోదాడ, ఏప్రిల్ 08 (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన జంగిలి నాగమణి గద్దె మధు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను అందిస్తుందన్నారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ త్వరితగతిన మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కంటూ వేణు,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




కోదాడ, ఏప్రిల్ 08 (శుభోదయం న్యూస్): నయా నగర్ అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ ఆడిటోరియం నందు అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ చైర్మన్ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ కళాశాల సీఈఓ ఎస్ఎస్ రావు, బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ



అధ్యక్షులు బాలాజీ లు పాల్గొని వేడుకలను ప్రారంభించి. మాట్లాడుతూ. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు పండుగలు వాటి విలువలు సంప్రదాయాలు తెలియజేస్తూ విద్యార్థులతోనే ప్రతి పండుగల వేడుకలను సంప్రదాయ రీతిలో నిర్వహించడం పట్ల స్కూల్ యజమాన్యం నిర్వహిస్తున్న ప్రతి పండుగలకు సపోర్టుగా సహకరిస్తున్నందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక నృత్యాల ఆటపాటలతో ఆనందింపజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో విద్యావంతులుగా విజేతలుగా నిలిచిన వంటి విద్యార్థిని విద్యార్థులకు వారి ప్రతిభను గుర్తించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, విజయలక్ష్మి, మమత, లావణ్య, రమాదేవి, కవిత, స్రవంతి, మన్మధ రావు, వెంకటేశ్వర్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ప్రాధాన్యతన ప్రజలకు అవగాహన కల్పించిన సీఐ దేవయ్య



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ దార రాజేశం (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 08: ఈరోజు బెల్లంపల్లి కన్నాల బస్తి తాళ్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ దేవయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి బస్తీ వాసులకు ప్రతి ఒక్క లైన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది దీనిలో ప్రతి ఒక్క దుకాణదారుడు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా బస్తీల్లో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదరి శ్రీధర్ పిల్లి ఆనంద్ చింతల రాజ్ కుమార్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ అన్నం మల్లయ్య ,రాజన్న ,తాళ్ల లక్ష్మీనారాయణ రమేష్ కేశెట్టి అంజయ్య వివిధ పార్టీల నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మాకు తోచినంతలో మేము బస్తీలలో షాపుల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని చెప్పడం జరిగింది.

## సంఘ విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్సై రాజేందర్




ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 08: తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన వెంచపల్లి గ్రామంను చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, కోటపల్లి ఎస్సై రాజేందర్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ముందుగా ప్రాణహిత నది తీరంను సందర్శించి పడవలు నడిపే యజమానులు, మత్స్యకారులతో మాట్లాడారు. సరిహద్దులలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినా, కదలికలలో తేడా కనిపించిన వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. సరిహద్దు గుండా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులతో మాట్లాడి వారి వివరాలు నమోదు చేశారు. అనంతరం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి



గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. సి సి కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. సైబర్ మోసాలు జరుగుతున్న తీరును వివరించిన సీఐ, ఎస్సై లు సైబర్ నేరాల నియంత్రణ చర్యలను వివరించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణ కు సహరించాలని, గ్రామాల్లో మత్తు పదార్థాల విక్రయాలు జరిగిన, సేవించిన పోలీస్ లకు తెలియచేయలన్నారు. మహిళ భద్రత కు భంగం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంగిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామంలో సమస్యలు ఉంటే పోలీస్ ల దృష్టి కి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తాన్నారు. గ్రామంలోని యువత కు వాలీబాల్ కిట్ లను పంపిణీ చేశారు.

## శ్రీరామనవమి సందర్భంగా కొయ్యలగూడెం గ్రామంలో ఘనంగా రాథోత్సవం





చౌటుప్పల్ ఏప్రిల్ 8 (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కొయ్యలగూడెం గ్రామంలో గత 44 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం ఆదివారం రోజు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు సోమవారం రోజు సీతారామచంద్రుల పట్టాభిషేకం నిర్వహించారు, మంగళవారం రోజున రథోత్సవం సీతారాముల రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు పురవీధుల డప్పు చప్పులతో కోలాట చెప్పులతో సీత రామచంద్రుల విగ్రహాలను ఊరేగింపు చేశారు ఇట్టి కార్యక్రమంలో కర్నాటి సుధాకర్, కర్నాటి విటల్, మదూరి నాగేష్, పొట్టబత్తిని సదానందం, బోనగిరి లక్ష్మీపతి, పోశం రవి, పోశం నరేందర్, అప్పం చంద్రమౌళి.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పేషెంట్లకు అన్నదానం



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 8: బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్త కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు . ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ కి , దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్త కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి,జేరిపోతుల చంద్రకళ సేవకులు దొంగల మధుకర్ పోతరాజులు తిరుపతి, ఎండి యూసఫ్, మరియు దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## మంచిర్యాల జిల్లా బేబీ స్టూడియోలకు వార్నింగ్



ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్ )ఏప్రిల్ 8: ఉదయం రామ్ చెరువు పార్క్ దగ్గర మాంగల్య కుమార్ ని పిలిపించడం జరిగింది... తను ఆఫర్ పెట్టడానికి కారణాలు వివరిస్తూ బేబీ స్టూడియోలు ఇష్టారాజ్యంగా తక్కువ రేట్లకు నేరుగా కస్టమర్ సర్వీస్ చేస్తున్న కారణంగా తను కూడా తగ్గాల్సి వచ్చిందని వివరించారు.... బేబీ స్టూడియో యజమానుందని పిలిపించి మాట్లాడడం జరిగింది... ఈరోజు నుండి ప్రతి స్టూడియోలో 7000 రూపాయలు రెండు తీసుకుంటామని వారు తెలియజేశారు ఆ రెంట్ నుండి ఎలాంటి క్యాష్ బ్యాక్ ఫోటోగ్రాఫర్ కి రాదు... ఇక మీదట ఏ బేబీ స్టూడియోలో నేరుగా కస్టమర్ కి సర్వీసులు నిలిపివేస్తామని హామీ ఇచ్చారు... ఫోటోగ్రాఫర్ ప్రమేయం లేనిది ఏ బేబీ స్టూడియో వారు నేరుగా కస్టమర్ కి సర్వీసులు ఇవ్వరు... అలా లేరుగా సర్వీసులు అందించినట్టు రుజువైతే 50 వేల రూపాయల జరినామా. నెలరోజులు స్టూడియో బంద్... ఈ ఒప్పందానికి ప్రతి ఒక్క స్టూడియో యజమాని అంగీకరించి నారు... ఈ కార్యక్రమంలో మందమరి మంచిర్యాల శ్రీరాంపూర్ సభ్యులు అందుబాటులో ఉన్నవారు పాల్గొన్నారు.

## 31వ వార్డులో చైర్మన్ పోలూరి పర్యటన



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య ( శుభోదయం న్యూస్) గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, కమీషనర్ ధూళిపాళ్ల వేణుబాబుతో కలిసి 31వ వార్డులో పర్యటించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల ప్రకారం 31వ వార్డులో, మెయిన్ రోడ్డు, అన్నా క్యాంటీన్ ప్రాంతాలను పర్యవేక్షించామన్నారు.31వ వార్డ్లో నీటి ఎద్దడితో చాలా ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ సమస్యను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ద్రుష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించడానికి క్రుషి చేస్తామన్నారు. త్వరలో కాలువలు కూడా అన్ని బాగు చేయిస్తామని తెలిపారు.వారి వెంట మున్సిపల్ ఇంజనీరింగ్, శానిటరీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి వరుస ఘటనలు జరుగుతున్నా.. నిర్లక్ష్యం వీడని హైవే రోడ్డు కాంట్రాక్టర్



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మండలంలోని మిట్టగుడిపాడు గ్రామానికి చెందిన దూదేకుల సిద్ద (32) సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇటీవల నెలలో వరుస రెండు ప్రమాద ఘటనలు చూడు చేసుకున్నా రోడ్ సేఫ్టీ అధికారుల్లో చలనం లేకపోవడం, జాతీయ రహదారి పై ఎటువంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. రోడ్ సేఫ్టీ కోసం బ్లాక్ స్పాట్స్ ఏర్పాటు క్రమంలో గుంతల వెంబడి మట్టి కుప్పలను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్యం ఇప్పటికి ఇద్దరి బలి తీసుకుంది. మండలంలోని పాల్వాయిలో జరిగిన ఫంక్షన్ లో పాల్గొని మోటార్ బైక్ పై తిరిగి స్వగ్రామానికి బయలుదేరుతుండగా జాతీయ రహదారిపై ఉన్న మట్టి కుప్పను ఢీ కొట్టి ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదంలో సిద్దయ్య మృతి చెందగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గురజాలకు తరలించారు. మృతుడు రెంటచింతలలోని శ్రీరామ ఫెర్టిలైజర్స్ దుకాణంలో సేల్స్ మెన్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య సైదాబి, భాషిరా(10) పర్వీన్ (7) ఆషా బేగం(5) పిల్లలు ఉన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ ల సమస్యల పరిష్కారానికి మంత్రి నిమ్మల రామానాయుడు హామీ..

### అసోసియేషన్ నాయకులు కుమారస్వామి...




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హామీ ఇచ్చినట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్ల అసోసియేషన్ నాయకులు కుమారస్వామి తెలిపారు. మంగళవారం హంద్రీనీవా ప్రాజెక్టు నిర్మాణ పనులు ను పరిశీలించేందుకు వచ్చిన ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు ల ను అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర, జిల్లా కార్యదర్శి బాలయ్య లతో కలిసి ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ సమస్యలు అయినటువంటి వన్ ఇంజనీర్- వన్ డిపార్ట్మెంట్, క్వాలిఫికేషన్ కి తగినట్లు కేటగిరీ మార్పు , టెక్నికల్ పే స్కేల్ మరియు ఇతర సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. దీనికి మంత్రి స్పందిస్తూ మీ సమస్యలు గురించి ఇప్పటికే డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. మీకు తప్పకుండా న్యాయం చేస్తాం అని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ రాష్ట్ర టెక్నికల్ సెక్రటరీ ఏలూరు రవి కుమార్, స్వామి నాయక్, స్థానిక ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో సుంకులమ్మ అమ్మవారుకు ప్రత్యేక పూజలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలి లో ని ఎస్సీ కాలనీలో సుంకులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడంతో మంగళవారము మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు, వైసిపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలో శ్రీనివాస్ రెడ్డి అమ్మవారు కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతన ఆలయం నిర్మించేందుకు పై కప్పు (ఆర్సి) గ్రానైట్ బండలు, మైక్ సెట్ ల కోసం తమ కుటుంబం రూ 2 లక్షల వరకు ఆలయం కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి ఐటి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణం చెందిన మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జనసేన నాయకులు



మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్, వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్) : మాచర్ల మండలంలోని నాగార్జున సాగర్ కి చెందిన మత్యకారుడు జనసేన కార్యకర్త సురడా భూలోకం అకాల మరణం చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జనసేన నాయకులు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి,అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు, మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, రుద్రాల రవి, స్థానిక నాయకులు తాడిమల్ల రాహుల్, సురడా అశోక్, శ్రీను లు మ్రుతుని కుటుంబాన్ని పరామర్శించారు.మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్యవైశ్య సంఘం నాయకులు కట్టమూరి సతీష్ 10వేల రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసైనికులకు ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## సత్తా చాటిన హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



గన్నవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - సురేష్, ఏప్రిల్ 8(శుభోదయం న్యూస్) : హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ సెకండ్ లెవెల్ లో జాతియ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి రాజేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులలో 345 మంది తమ ప్రతిభను కనబరిచారని బహుమతులను గెలుపొందారని, వీరిలో ఇద్దరు ప్రథమ బహుమతిని, ఇద్దరు ద్వితీయ బహుమతిని, ముగ్గురు తృతీయ బహుమతిని, మరి కొందరు ప్రత్యేక బహుమతులు పొందగా 159 మంది విద్యార్థులు కన్సోలేషన్ బహుమతులు పొందారని, 151 మంది గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఏజిఎం పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ ఉదయ్ భాస్కర్, ఏలూరు జోనల్ ఎక్కడ మీకు కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఏవో రమణ, డీన్ మౌలాలి, సి బ్యాచ్ ఇంచార్జ్ మురళి, ప్రైమరీ ఇంచార్జె చిన్న రంగా లు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని శుభాకాంక్షలు అందజేశారు.

## వి ఎన్ పురంలో డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ లక్ష్మి మౌనిక



గన్నవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - సురేష్ ఏప్రిల్ 08 (శుభోదయం న్యూస్): కేసరపల్లి శివారు వి. ఎన్. పురంలో పుడకుపోయిన డ్రైనేజ్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక. సోమవారం కాలనిలో పూడిక తీతపనులను పంచాయతీ సిబ్బంది తో నిర్వహిస్తిన్నారు. ఎప్పటి నుంచో పెరకుపోయిన మురుగును తొలగించాలని సర్పంచ్ ను గ్రామస్తులు కోరడంతో సర్పంచ్ స్పందించి పనులను మొదలు పెట్టారు. సర్పంచ్ స్పందించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాపులపాడు మేజర్ కు 200 క్యూసెక్కుల నీటిని సరఫరా చేయాలి

### బాపులపాడు మేజర్ 0.0 కి.మీ. రెగ్యులేటర్ దగ్గర నీటి విడుదలను పరిశీలించిన సాగునీటి సంఘాల సారథులు



గన్నవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - సురేష్, ఏప్రిల్ 8 (శుభోదయం న్యూస్): గన్నవరం శాసన సభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని నూజివీడు బ్రాంచ్ కాలువకు వారం రోజుల క్రితం నీటి విడుదల చేసిన నేపథ్యంలో ఆ సాగునీరు నూజివీడు మేజర్ ద్వారా నూజివీడు మండలం రావిచర్ల దగ్గర ఉన్న బాపులపాడు మేజర్ 0.00 కి.మీ. రెగ్యులేటర్ దగ్గరికి చేరుకున్నాయి. బాపులపాడు మేజర్ నుంచి దిగువకు విడుదలవుతున్న నీటిని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు కొల్లి శ్రీనివాసరెడ్డి (రెడ్డిగూడెం), పామర్తి శ్రీనివాసరావు (నున్న) స్థానిక ఎన్.ఎస్.పి. అధికారులు నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి పరిశీలించారు. ఆ సమయంలో దిగువకు 50 క్యూసెక్కుల సాగునీరు విడుదల అవటాన్ని వారు గమనించారు పైనుంచి వస్తున్న సాగర్ జలాలకు సాగునీటి సంఘాల సారథులు పూలు జల్లి స్వాగతం పలికారు.ఇదే విషయమై ఈరోజు సాయంత్రం బాపుల పాడు మండలం రంగన్నగూడెం లోని నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ క్యాంప్ కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేసినప్పటికీ పై ప్రాంతాల్లో కూడా తీవ్ర నీటి ఎద్దడి ఉన్నందువల్ల నూజివీడు బ్రాంచ్ కాలువకు ఈరోజు 500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారని ఈ నీటి పరిమాణాన్ని 700కు పెంచి బాపులపాడు మేజర్ 0.0 కి.మీ. దగ్గర 200 క్యూసెక్కులు నిరాటంకంగా ఏప్రిల్ 20 వరకు సరఫరా చేసి దిగువన నూజివీడు ఎక్స్టెన్షన్ మేజర్ పరిధిలోని రామన్నగూడెం, బాపులపాడు మేజర్ పరిధిలోని ఈదులగూడెం, మల్లవల్లి, రంగన్న గూడెం,రేమల్లె, వేలేరు కేసరపల్లి మైనర్ పరిధిలోని బండారు గూడెం గన్నవరం నీటి సంఘాల పరిధిలో సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించి భూగర్భ జలాల పరిరక్షణ కొరకు చెరువులకు కూడా త్రాగునీరు ఇవ్వాలని ఎన్.ఎస్.పి. ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఎన్నో అడ్డంకులను దాటి నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 250 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల సమన్వయంతో అతి కష్టం మీద సాగర్ జలాలు దిగువకు వస్తున్నాయని నూజివీడు బ్రాంచ్ కాలువ పరిధిలో 27 కి.మీ. నూజివీడు మేజర్ పరిధిలో 20 కి. మీ. ఎగువన ఉన్న నీటి సంఘాల అధ్యక్షులు ఆయకట్టు రైతులు అండర్ టన్నెల్స్ దగ్గర నీటి వృధాను అరికట్టి సాగర్ జలాలు నూజివీడు, గన్నవరం నియోజకవర్గ పరిధిలో చివరి ప్రాంతాలకు వెళ్లడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ యర్రా వెంకట శ్రీనివాసరావు బాపులపాడు డి.సి. వైస్ చైర్మన్ గంపా చిన్న పంగిడేశ్వరరావు రామన్నగూడెం నీటి సంఘం అధ్యక్షులు పల్లగాని నాగేంద్రరావు మల్లవల్లి నీటి సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు చొప్పరమెట్ల సర్పంచ్ శ్రీమతి కూరాకుల ఊర్మిళ ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కే.ప్రసన్న కుమార్, వి. జయ రాజు, వై.నవీన్ బాబు ఆయకట్టు ప్రముఖులు జూలూరి కోటేశ్వరరావు, పల్లగాని మల్లికార్జున, కొలుసు శ్రీనివాసరావు, అక్కినేని కృష్ణాజి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంతో బాధపడుతున్న మహిళలకు ఆర్థిక సహాయం అరుణాచల ఆర్గనైజేషన్ కమిటీ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా : బాపట్ల మండలం అడవిపల్లి పాలెం పంచాయితీ సుమామీ కాలనీలో నివాసం ఉంటున్నటువంటి.చోడిపల్లి సీత అనే నిరుపేద మహిళ రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో ఉన్నటువంటి మహిళకు ఇటీవల కాలంలో అనారోగ్యంగా ఉందని హాస్పటల్ కి వెళ్లి డాక్టర్ చూయించగా డాక్టర్ గుండెకు రక్తప్రసరణ జరగటం లేదు గుండె ఆగిపోయే పరిస్థితిలాగాఉంది త్వరగా మీరు డబ్బులు తీసుకొచ్చుకుంటే ఆపరేషన్ చేస్తామని చెప్పగా ఎక్కువ మొత్తంలో డబ్బులు అవసరం అవుతాయి అని తెలుసుకున్న బాధితురాలు సీత,ఉన్నంతటిలోనే మందులు తీసుకొచ్చుకొని తర్వాత ఆపరేషన్ చేయించుకుంటాను అని చెప్పి వచ్చేసేది.గత నెలలో మందులు తెచ్చుకోవటానికి కూడా డబ్బులు లేక ఇబ్బంది పడినటువంటి బాధితురాలి సమస్యను,అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్,వారి దృష్టికి తీసుకువచ్చిన గోగు శివ అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారి స్పందించి సభ్యులందరూ సహకారంతో.విఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రొప్రైటర్ గోపాలం రామస్వామి, శశికళ దంపతుల చేతుల మీదగా 5000 రూపాయలు ఆర్థికం సహాయం అందజేసినటువంటి,అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ వారు ఈ కార్యక్రమంలో: కొండపాటూరి అనిల్ కుమార్,కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు ,ఉప్పాల మురళి,చందనం రాజేష్ ,ఎస్.కె నజరుల ఎస్.కే జిలాని పాల్గొన్నారు,

## మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు



మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్, వేల్పుల చిన్న గురవయ్య (శుభోదయం న్యూస్) : మహిళాభివృద్ధి మరియూ స్త్రీ శిశు సంక్షేమశాఖ జిల్లా ప్రాజెక్టు అధికారిణి ఉమాదేవి ఆదేశాల మేరకు మంగళవారం మాచర్ల బస్టాండ్ లో మిషన్ వాత్సల్య కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు మాచర్ల అధికారిణి జి.లీలావతి ఆధ్వర్యంలో క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అభాగ్యులైన శిశువులను బ్రతకనిద్దామని, వారిని ఎదగనిద్దామని, వారిని తల్లి ఒడికి చేర్చుదామని అన్నారు. కమిషనర్ డి. వేణుబాబు మాట్లాడుతూ పురిట్లో పుట్టిన బిడ్డలను చెత్త కుప్పల్లో పడేస్తే ఎవరైనా చూసి వారిని బస్టాండ్ లో వారికోసం ఏర్పాటు చేసిన ఊయలలో వేస్తే వారిని ప్రభుత్వం ఆదరిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఊయలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.సిడిపిఓ లీలావతి మాట్లాడుతూ వద్దనుకుంటున్న బిడ్డను రోడ్డు పక్కన, కాలువల్లో చెత్త కుప్పల్లో పడవేయవద్దన్నారు.ఎక్కడైనా అలాంటి బిడ్డలు కనిపిస్తే చైల్డ్ కేర్ నెంబర్ 1098,181,100,112 నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శిశు గ్రుహ బాలల సంరక్షణ విభాగం ఉన్నదని,అనాధ బిడ్డలను అక్కడికి చేరిస్తే ప్రభుత్వం వారికి అన్ని ఆలనా పాలన చూస్తుందన్నారు. అదేవిధంగా దత్తత తీసుకోవాలనుకున్న వారికి ప్రభుత్వం అన్ని అనుమతులు నిబంధనలతో బిడ్డలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మెట్టు గోవిందరెడ్డి, ఆర్టీసీ డిఎంఈ శ్రీనివాసరావు, అంగన్వాడీ సూపర్వైజర్లు వి. దుర్గా,ఎం.జ్యోతి అంగన్వాడీ కార్యకర్తలు శివకుమారి, రుక్మిణీ,సీత, జయలక్ష్మి, సుబ్బలక్ష్మి, పార్వతి, శారదాంబిక,రాధికారాణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవమునకు మంత్రి ఫరూక్ ను ఆహ్వానించిన జిల్లా యంత్రాంగం




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతీ మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవము ఏప్రిల్ 11వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 నిమిషములకు స్థానిక పద్మావతి నగర్ ఆర్చ్ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పుష్పమాలంకరణ అలాగే ఉదయం 10:30 కి బొమ్మలసత్రం నందుగల బీసీ బాలికల వసతిగృహం నందు మీటింగ్ నిర్వహించబడునని తెలియజేసిన జిల్లా యంత్రాంగం.ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఓబులేసు, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు వేణుగోపాల్, సురేష్ వచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మర్యాదపూర్వక కలిసి వారికి ఆహ్వాన పత్రిక ను అందజేశారు.

## ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు 19 గ్రామాలు ఎంపిక : జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన పథకంపై గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసిన 19 గ్రామాల్లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చాగలమర్రి మండలంలోని మద్దూరు, పెద్దబోదనం, పాణ్యం మండలంలోని చెందిన గోనవరం, కొండజూటూరు, జూపాడుబంగ్లా మండలంలోని పి.గణపురం, నంద్యాల మండలంలోని రాయమల్పురం, రుద్రవరం మండలంలోని పెద్దకంబులూరు, వెలుగోడు మండలంలోని అదుల్లపురం, గోస్పాడు మండలంలోని సంబవరం, పసురపాడు, బేతంచెర్ల మండలంలోని గొల్లగుట్ట, కోవెలకుంట్ల మండలంలోని సౌదరిదిన్నె, మహానంది మండలంలోని తమ్మడపల్లి, మసీదుపురం, పాములపాడు మండలంలోని వేంపెంట, మిడ్తూరు మండలంలోని అలగనూరు, చెరుకుచెర్ల, ఆత్మకూరు మండలంలోని వడ్లరామపురం, ఆళ్లగడ్డ మండలంలోని పాతకందూర్ గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామీణ యోజన క్రింద ఎంపిక చేసి అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం 20 లక్షలు మంజూరు చేయడంతో పాటు అదనంగా అడ్మిన్ కాస్ట్ పరంగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు గ్రామ సర్పంచులు, ఎంపిడిఓలు గ్రామాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎక్కువ శాతం సిసి రోడ్లు, బిటి రోడ్లకే ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## కొర్రప్రోలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశా డే మీటింగ్ కార్యక్రమం



దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధి లోని కొర్ర ప్రోలు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మరియు జిల్లా మలేరియా అధికారి నరెడ్ల మధుసూదనరావు ఆదేశాల మేరకు ఆశా డే మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రైడే డ్రై డే మరియు వడ దెబ్బ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంట్లో మరియు పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చుమలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ నివారించ వచ్చును అని చెప్పినారు. వాతావరణం లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని కూడా చెప్పారు. ఫ్రిజ్ లు, టైర్లు, కొబ్బరిబోండాల్లా, ప్లాస్టిక్ వ్యర్థాలు, కూలర్ లు, రోళ్ళు, కుండలు, డ్రమ్ములు లో నిల్వ నీరు లేకుండా ప్రతి శుక్రవారం నీరు పారబోసి శుభ్రంగా తుడిచి ఎండబెట్టి వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు,రాఘవేంద్ర, మస్తాన్ బీ హెచ్ వీ, ఆరోగ్య కార్యకర్త లు, ఆశాలు పాల్గొన్నారు.

# 400 ఎకరాలు కాదు వేల ఎకరాల భూకంభకోణం బయటపెడుతా: కెటిఆర్



హైదరాబాద్: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో భారీ భూకుంభకోణాన్ని బయటపెడతానని హెచ్చరించారు. 400 ఎకరాలు కాదు అని దాని వెనుక వేల ఎకరాల భూకుంభ కోణం ఉందని ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో బిజెపి ఎంపి కూడా ఉన్నారని, రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. ఒకరు ఢిల్లీ నేతల చెప్పులు మోస్తే, మరొకరు ఢిల్లీకి బ్యాగులు మోస్తున్నారని కెటిఆర్ చురకలంటించారు. కాంగ్రెస్, బిజెపిలకు ఉమ్మడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్‌ని కాపాడుతోంది కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అని విమర్శలు గుప్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బిజెపి ఇచ్చిన అచ్చే దిన్ వచ్చిందని, ఎన్ డిఎ ప్రభుత్వం ఒకే రోజు హ్యాట్రిక్ సాధించిందని దుయ్యబట్టారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం ఎల్‌పిజి సిలిండర్ల ధరను రూ.50 పెంచడంతో పాటు పెట్రోల్, డీజిల్ కు అదనంగా రెండు రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని విధించిందని కెటిఆర్ ధ్వజమెత్తారు. స్టాక్ మార్కెట్ లో ఒక్క రోజులోనే 19 లక్షల కోట్ల సంపద ఆవిరైపోయిందని మండిపడ్డారు. ఇది అచ్ఛే దిన్ నుంచి హామీనా?, మేక్ ఇన్ ఇండియా నినాదామా ? అని మోడీ ప్రభుత్వంపై కెటిఆర్ విరుచుకపడ్డాడు.

# 'భయపడొద్దు.. ఇన్‌కంట్యాక్స్ వాళ్లేమీ రారు': ?ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: 'భయపడొద్దు.. ఇన్‌కంట్యాక్స్ వాళ్లేమీ రారు' అంటూ ప్రధాని నరేంద్ర మోదీ పీఎంఎంవై లబ్ధిదారునితో సరదాగా అన్న మాటలు వైరల్‌గా మారాయి. ఈరోజు (మంగళవారం) ?ప్రధాని నరేంద్ర మోదీ.. ప్రధానమంత్రి ముద్రా యోజన (పీఎంఎంవై) లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సంభాషించారు. ఈ కార్యక్రమాన్ని ముద్రా యోజన పథకం ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. చిరు వ్యాపారులకు రుణ సహాయం అందించే లక్ష్యంతో 2015లో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పీఎం మోదీ దేశవ్యాప్తంగా ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన ఒక లబ్ధిదారు తన వ్యాపార విజయ గాథను ప్రధాని మోదీతో పంచుకున్నాడు. తాను ముద్రా యోజన లో రూ. 10 లక్షల రుణం తీసుకుని, వ్యాపారాన్ని విస్తరించినట్లు తెలిపాడు. ఇదే సమయంలో అతను తన ఆదాయం గురించి చెప్పడానికి కొంత ఆలస్యం చేయడంతో.. ప్రధాని మోదీ సరదాగా 'భయపడకు, ఆదాయపు పన్నుశాఖ అధికారులు రారు' అని అన్నారు. ఈ వ్యాఖ్య లబ్ధిదారులలో నవ్వులు పూయించింది. తరువాత ఆ లబ్ధిదారు కూడా నవ్వుతూ తన ఆదాయ వివరాలు తెలియజేశాడు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ముద్రా యోజన పథకం చిరు వ్యాపారుల కలలను సాకారం చేసిందని, దేశంలోని పేదలు, యువత, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందించిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్ లబ్ధిదారుని విజయాన్ని ప్రధాని ప్రశంసిస్తూ రూ. 10 లక్షల రుణంతో ఎంత పెద్ద వ్యాపారాన్ని నడిపారనేది చూస్తే గర్వంగా ఉందని, ఇది దేశ యువతకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ పథకం కింద ఇచ్చే రుణ పరిమితిని మరింత పెంచే యోచనలో ఉన్నట్లు ప్రధాని మోదీ సూచన ప్రాయంగా తెలిపారు. ముద్రా యోజన పథకాన్ని 2015 ఏప్రిల్ 8న ప్రారంభించారు. ఈ పథకం కింద ఇప్పటివరకు 46 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు రూ. 27 లక్షల కోట్లకు పైగా రుణాలు మంజూరు చేశారు. ఈ పథకం ద్వారా రుణాలు పొందిన వారిలో 68శాతం మంది మహిళలు ఉన్నారు. ఇది మహిళా సాధికారతకు ఉదాహరణగా పలువురు చెబుతుంటారు.

# మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలి: వైఎస్ జగన్



గుంటూరు,: జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "సింగపూర్ స్కూల్ ప్రమాదంలో పవన్ కల్యాణ్‌గారి తనయుడు మార్క్ శంకర్ గాయపడ్డాడని తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యా. ఈ క్లిష్ట పరిస్థితులలో ఆ కుటుంబానికి అండగా ఉంటాం. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని ఎక్స్ ఖాతాలో వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

## మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జగన్ ట్వీట్

సింగపూర్‌లో ఓ స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంతో పవన్ చిన్న కొడుకు మార్క్ శంకర్ పవనోవిచ్‌కు చేతులు, కాళ్లకు గాయాలు అయినట్లు సమాచారం. ప్రస్తుతం అక్కడే ఓ ప్రముఖ ఆసుపత్రిలో శంకర్ కు చికిత్స అందుతోందని, అతని ఆరోగ్యంపై ఆందోళన అక్కర్లేదని వైద్యులు చెప్పినట్లు తెలుస్తోంది.

# అణు కార్యక్రమంపై ఇరాన్‌తో ప్రత్యక్ష చర్చలు



వాషింగ్టన్ : అణు కార్యక్రమంపై అమెరికా, ఇరాన్‌లు ప్రత్యక్ష చర్చలు ప్రారంభించనున్నాయని అధ్యక్షులు ట్రంప్ సోమవారం ప్రకటించారు. ఇరాన్‌తో నేరుగా చర్చలు జరపనున్నామని, శనివారం ప్రారంభం కానున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌తో బేటీ కానున్నామని, ఏమి జరుగుతుందో వేచి చూద్దామని అన్నారు. ఇరు దేశాలు ఒప్పందం చేసుకోవడం ఉత్తమం అని అందరూ అంగీకరిస్తున్నారని తాను భావిస్తున్నానని అన్నారు. ఓవల్ కార్యాలయంలో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూతో చర్చల సందర్భంగా మీడియాతో మాట్లాడారు. అణు కార్యక్రమంపై ప్రత్యక్ష చర్చలు జరపాలని లేదా బాంబుదాడులు ఎదుర్కోవలసి ఉంటుందని ఇటీవల ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అమెరికాతో ప్రత్యక్ష చర్చలు అర్థం లేనివని ఇరాన్ వెల్లడించింది. అయితే పరోక్ష చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది.


# స్మార్ట్ గా చెడగొడుతున్నాయ్!

## మొబైల్‌లో యూట్యూబ్ ఓపెన్ చేస్తే ఆశ్లీల యాడ్స్
## ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ స్క్రోలింగ్ వీడియోల్లో కూడా ఇదే పరిస్థితి
## యూట్యూబ్‌లో అయితే థంబ్ నెయిల్‌లోనే ఆసక్తి కలిగించే టైటిళ్లు
## చిన్నారులు, యువతపై పెనుప్రభావం
## లైబ్రరీలు, క్రీడా మైదానాలు వదిలేస్తున్న విద్యార్థులు

ఇప్పుడంతా గూగుల్ తల్లి మాయ.. తాజాగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కొత్తపుంతలు తొక్కుతున్న స్థితిలో మనం ఉన్నాం. స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు ప్రపంచం అంతా మన చేతిలో ఉంటోంది. సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందుతుందో అంతే వేగంగా దుష్పరిణామాలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్నారులు, యువత వీటి ప్రభావానికి లోనై బానిసలవుతున్నారు. ఇప్పుడుగనుక తల్లిదండ్రులు మేల్కొనకపోతే భవిష్యత్‌లో పిల్లలు చెడుదారులు పట్టే అవకాశం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కందుకూరు రూరల్: యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఒక వీడియోను ఓపెన్ చేస్తే చాలు ముందు వచ్చేది యాడ్స్. ఆ యాడ్స్ కూడా ఆశ్లీలంగా ఉంటాయి. ఆసక్తి కలిగించేలా థంబ్ నెయిల్ టైటిళ్లు ఉంటాయి. ఉదాహరణకు.. లవ్, ఫ్యాషన్, సెక్స్ గురించి మాట్లాడుకోవడం లేదా తెలుసుకోవడంలో తప్పేముంది. వెంటనే ఈ యాప్ డౌన్‌లోన్ చేసుకోండని ఒక యాడ్. మీకు గార్ల్ ఫ్రెండ్.. బాయ్‌ఫ్రెండ్ లేదని బాధపడుతున్నారా... ఒంటరిగా ఫీలవుతున్నారా.. ఇంకెందుకు ఆలస్యం ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఎంజాయ్ చేయండి.. ఇది మరో యాడ్.

### దారుణంగా థంబ్ నెయిల్

యూట్యూబ్ వీడియోలో థంబ్ నెయిల్ టైటిల్స్ మరీ దారుణంగా ఉంటున్నాయి. వయస్సులో ఉన్నవాళ్లు ఈ వీడియోను ఒంటరిగా చూడండి. చిన్నపిల్లలకు దూరంగా ఉండి ఈ ఆడియోను వినండి. పెళ్లిలో శృంగారం పాత్ర ఎంటీ? ఇలా రకరకాలుగా పిల్లలను ఆకర్షించే విధంగా టైటిళ్లు పెడుతున్నారు. అవి చూసిన పిల్లలు తెలిసీ తెలియక ఈ వీడియో ఎంటి ఇలా ఉంది డాడీ అని ఒకరు. శృంగారం అంటే ఎంటీ మమ్మి ఒక పాప.. ఈ వీడియోలో చిన్న చిన్న బట్టలు వేసుకున్నారెంటమ్మా అని మరొకరి ప్రశ్న. ఇలా తల్లిదండ్రులకు పిల్లల నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నా పిల్లల అల్లరిని తట్టుకోలేక



స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నారు. గతంలో వీడియో గేమ్స్‌కు ఎక్కువగా పిల్లలు ఆకర్షితులు అవుతున్నారని గేమ్‌లు డౌన్‌లోన్ చేయడం లేదు. అయితే నేరుగా యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లు ఓపెన్ చేసి వీడియో చూస్తుండు అని తల్లిదండ్రులు చెప్పి వారి పని వారు చేసుకుంటున్నారు. కానీ ఆ వీడియో చూస్తూ ఉన్న సమయంలో మధ్య మధ్యలో ఆశ్లీల యాడ్స్ వస్తున్నాయి. వాటిని చూసిన పిల్లల ఆలోచనా సరళి మారిపోతోంది.

### తల్లిదండ్రులే కారణమా..?

యూట్యూబ్‌లో తల్లిదండ్రులు ఏ విధమైన వీడియో చూస్తున్నారో ఆ అంశాలకు అనుగుణంగానే ఆ తర్వాత వచ్చే వీడియోలు డిస్‌ప్లే అవుతుంటాయి. తండ్రి లేక తల్లి ఎలాంటి వీడియో చూస్తున్నారో అదే ఫోన్ పిల్లలు చూస్తుంటే అలాంటివే తిరిగి మీకు ముందుగా ఓుమెున్ అవుతుంటాయి. యూట్యూబ్‌లోనే స్క్రోలింగ్ వీడియో చూసి ఏ వీడియోకి ఉుయిుతే లైక్ కొడతామో అలాంటి రిలేటెడ్ వీడియోలే తిరిగి వస్తుంటాుయి. ఇలా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వీడియోలు వస్తున్నాుయి. తల్లిదండ్రులు తమ ఫోన్ పిల్లలకు ఇస్తున్నారంటే మీరు ఏులాంటి వీడియో చూస్తున్నారో వారికి కూడా అర్థముువుతుంది. వాటినే పిల్లలు చూసేలా మీరే పురోక్షంగా కారణం అవుతుున్నాుురు.

### గమనించకపోతే అంతే సంగతులు..

ఇది ఇలా ఉంటే ప్రాథమిక స్థాయి విద్యార్థులకు హోమ్ వర్క్ ఇస్తున్నారు. ఇంటి వద్ద వర్క్ చేసేటప్పుడు అర్థం కాకపోతే తల్లిదండ్రులను అడగండి లేదా రేపు స్కూల్‌కు వచ్చిన తర్వాత ఆ వర్క్ చేయండని ఉపాధ్యాయులు చెప్పాలి. కానీ ప్రస్తుతం ఉపాధ్యాయులు ఆ ప్రశ్న అర్థం కాకపోతే గూగుల్‌లో కొట్టండి లేదా యుట్యూబ్‌లో చూడండని చెప్తున్నారు. ఇళ్లకు వచ్చిన పిల్లలు మా సార్ ఫోన్‌లో చూసి ఈ లెక్కలు చేయమన్నాడని తల్లిదండ్రులను అడుగుతున్నారు. ఇక ఫోన్ వాళ్ల చేతికి పోతుంది. ఆ విద్యార్థి లెక్కలు చేస్తున్నాడా... ఇకేమైనా చూస్తున్నాడా అనేది ఆ తల్లిదండ్రులకు అర్థం కాదు. ఇలా ఓ తండ్రి కుమారుడికి ఫోన్ ఇస్తే లెక్కలకు బదులు ఏమి చూస్తున్నాడో గమనించాడు. తరువాత ఉపాధ్యాయుని వద్దకు వెళ్లి మీరు పిల్లలకు ఫోన్లు చూసి వర్క్ చేయమని చెప్పడం ఏమిటని ప్రశ్నించాడు. కానీ ఇలా అందరు పేరెంట్స్ అడగలేరు కదా.

### సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

ఆధునిక ప్రపంచంలో సామాజిక మాధ్యమాల అవసరం ఉన్నప్పటికీ.. వాటి వినియోగంలో పరిపక్వతను, విజ్ఞతను పాటించాల్సిన అవసరం ఉంది. సామాజిక మధ్యమాలు, మొబైల్ గేమ్స్‌కు బదులు పిల్లలు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి. మొబైల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి. చిన్న పిల్లలు అల్లరి చేస్తున్నారని మీ ఫోన్ పిల్లలకు ఇచ్చేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి స్మార్ట్‌ఫోన్లతో అనర్థాలు

స్మార్ట్‌ఫోన్ల వల్ల అనర్థాలు జరుగుతున్నాయి. కళాశాలల్లో ఫీజులు చెల్లించేందుకు ఇబ్బందులు పడే విద్యార్థులు కూడా వేల రూపాయల మొబైల్స్ వాడుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆన్‌లైన్ తరగతులు ఉంటాయి. కానీ ఎంత వరకు ఉపయోగించాలో అంతే ఉపయోగించాలి. అది కాస్తా వీరే కార్యకలాపాలకు దారి తీస్తున్నాయి. కళాశాలలకు ఫోన్లు తీసుకురావడం నిషేధించేందుకు ప్రయత్నించాలి.

### స్మార్ట్ ఫోన్లతో నష్టమే..

స్మార్ట్ ఫోన్లతో ఎంత మేలు ఉందో... అంతే చెడు కూడా ఉందని మానసిక వైద్య నిపుణులు చెప్తూనే ఉన్నారు. కానీ ప్రస్తుతం ఫోన్లు లేని విద్యార్థులు ఉండడం లేదు. పదో తరగతికి వచ్చారంటే ఫోన్ కచ్చితంగా ఉండాల్సిందే. ఇంటర్మీడియట్ చదివే పిల్లలను కాలేజీలకు ఫోన్లు తీసుకురావద్దన్నా వినడం లేదు. కందుకూరులోని కళాశాల సంక్షేమ హాస్టళ్లలోని అబ్బాయిలు, అమ్మాయిలు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటోంది. ఈ ఫోన్ల వల్ల ఏ విద్యార్థి కూడా సమయానికి నిద్ర పోవడం లేదు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో వీడియోలు ఓపెన్ చేసి చూస్తుంటే ఎప్పుడు ఆపుతారో కూడా తెలియని పరిస్థితి. దీని వల్లనే గాఢ నిద్ర లేక మానసికంగా యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్రీడా మైదానాల్లో ఉండాల్సిన విద్యార్థులు ఫోన్లు పట్టుకొని చెట్ల కింద, రూమ్‌లలో ఉండిపోతున్నారు.

# ట్రంప్ విధ్వంసం



'గ్రేట్ డిక్టేటర్' చిత్రంలో హిట్లర్ పాత్రధారిగా అభినయించిన చార్లీ చాప్లిన్ గ్లోబ్‌తో ఇష్టానుసారం ఆటలాడుకుంటున్న దృశ్యం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. కేవలం రెండేళ్లలో మీరు ప్రపంచానికే చండశాసనుడు కావొచ్చని చెప్పిన సలహాదారును... తనకు కాసేపు ఏకాంతం కావాలని బయటకు పంపి ఆ గ్లోబ్‌తో రకరకాల విన్యాసాలు చేస్తాడు. చివరికది మొహమ్మీదే భళ్లున బద్దలుకావటంతో ఆ ముచ్చట ముగుస్తుంది. జాత్యహంకారం తలకెక్కి ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని కలలుగన్న హిట్లర్‌పై అది తిరుగులేని వ్యంగ్యాస్త్రం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు అలాంటి ఆశలేం లేవుగానీ... వర్తమాన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అమరికను తలకిందులు చేయాలన్న సంకల్పం... అందువల్ల అమెరికా భారీగా లాభపడుతుందన్న మూఢ విశ్వాసం ఆవరించినట్టుంది. పర్యవసానంగా గత గురువారం నుంచి అంతర్జాతీయ మార్కెట్లన్నీ అధోగతిలో పయనిస్తున్నాయి. ట్రంప్ విధించిన ప్రతిచర్య సుంకాలతో మాంద్యం ముప్పు తప్పదన్న భయం వెన్నాడుతుండగా ప్రధాన ఈక్విటీల విచ్చలవిడి అమ్మకాలతో మార్కెట్లు పతనమవుతున్నాయి. మన బీఎస్ఈ, నిఫ్టీల్లో ఒక్క రోజులో రూ. 14 లక్షల కోట్ల సంపద ఆవిరైందని చెబుతున్నారు. ఆఖరి క్షణంలో స్వల్పంగా కోలుకో వటం వల్ల ఇక్కడితో ఆగింది గానీ రేపన్నరోజు బాగుంటుందన్న భరోసా చాలామందికి లేదు. దేన్నయినా తట్టుకోగల సామర్థ్యమున్న మన ఆర్థిక వ్యవస్థవల్ల త్వరలోనే సాధారణ స్థితి ఏర్పడగల దని చెబుతున్న నిపుణులూ ఉన్నారు. అంతర్జాతీయంగా అయితే ఎక్కడా ఆశారేఖ కనబడటం లేదు. డాలర్ బలహీనపడటం, చమురు ధరలు పడిపోవటంలాంటి పరిణామాలన్నీ కేవలం మదుపరుల్లో తాత్కాలికంగా అలుముకున్న నిరాశా నిస్పృహల వల్లే అని నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. చిత్రమేమంటే... ఇంత జరుగుతున్నా ఈ సంక్షోభాన్ని తాత్కాలికమైనదిగానే ట్రంప్ పరిగణిస్తు న్నారు. తానిచ్చిన డోస్ పనిచేయటం మొదలెట్టాక అమెరికా ఆర్థిక వ్యవస్థ శరవేగంతో ఎదుగుతుందని విశ్వసిస్తున్నారు. ఇదంతా చూస్తూ కూడా అధికార రిపబ్లికన్లు నోరెత్తరు. విపక్ష డెమాక్రాట్లూ మౌనంగానే ఉంటారు. సాధారణ ప్రజానీకం 'హ్యాండ్సాఫ్ ట్రంప్' అంటూ వేలాదిగా రోడ్లపైకొస్తున్నారు. మొత్తానికి ప్రపంచీకరణ కళ్లముందు కుప్పకూలుతోంది. ఈ ప్రపంచీకరణలో భాగస్వాములు కావటానికి ససేమిరా అన్న వర్ధమాన దేశాల పాలకులను నయానో భయానో దారికి తెచ్చి అక్కడి వనరులన్నిటినీ అమె రికా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎడాపెడా వాడుకున్న అమెరికా... ట్రంప్ ఏలుబడి వచ్చాక దానికి విరుద్ధమైన పోకడలకు పోతోంది. ఇన్నేళ్లుగా అమెరికాను అన్ని దేశాలూ దోచుకున్నాయని ఎదురు ఆరోపిస్తోంది. గతవారం 'అమెరికా విముక్తి దినం' రోజున మిత్రులు, ప్రత్యర్థులన్న విచక్షణ కూడా లేకుండా సుంకాల మోత మోగించేందుకు ట్రంప్ అధ్యక్షుడికి వుండే 'ఎమర్జెన్సీ' అధికారాలను వినియోగించుకున్నారు. కేవలం యుద్ధ సమయాల్లో వాడుకోవాల్సిన ఈ అధికారాలను రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఆయన చేజిక్కించుకున్నా అమెరికన్ కాంగ్రెస్‌గానీ, ఇన్నాళ్లుగా స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహించిన రిపబ్లికన్లు గానీ, బహుళజాతి కార్పొరేషన్లు గానీ నోరెత్తక పోవటం ఆశ్చర్యకరం. కేవలం కెనడాపై విధించిన అదనపు సుంకాలను రద్దు చేయటం వంటి పరిమిత చర్య మినహా సెనేట్ మౌనంగా ఉండిపోయింది. ఈమాత్రం చర్యను కూడా ట్రంప్ మద్దతుదారులు సహించలేకపోతున్నారు. మాదకద్రవ్య ముఠాలను అదుపు చేయటా నికి విధిస్తున్న సుంకాలను వ్యతిరేకిస్తారా అంటూ బ్లాక్‌మెయిల్‌కు దిగుతున్నారు. ఈ సుంకాల విధింపు గుడ్డెద్దు చేలో పడిన చందాన ఉన్నదని జనాభా పెద్దగాలేని హెర్డ్ అండ్ మెక్‌డోనాల్డ్ ద్వీపాల వంటి అతి చిన్న ప్రాంతాలను సైతం వదలని తీరు గమనిస్తే తెలుస్తుంది. ప్రపంచంలో అమెరికా స్థానాన్ని కైవసం చేసుకుని, అగ్రగామిగా నిలబడాలని దశాబ్దాలుగా చైనా పథకాలు పన్నుతోంది. ట్రంప్ దాన్ని వేగవంతం చేశారు. సుదీర్ఘకాలం నిర్మించుకున్న అనుబంధం కారణంగా ఇన్నాళ్లూ పాశ్చాత్య ప్రపంచం అమెరికాను సమర్థిస్తూ పోయింది. కెనడా, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా వంటివన్నీ అమెరికా ఏం చేసినా అది లోకకల్యాణం కోసమే నన్నట్టు వంతపాడాయి. ఇలాంటి అనుకూలతలు లేని కారణంగానే పూర్వపు సోవియెట్ అయినా, ప్రస్తుత రష్యా అయినా, చైనా అయినా దీటుగా నిలబడలేకపోయాయి. కానీ ట్రంప్ దాన్ని కాస్తా మార్చేశారు. కెనడా కొత్త ప్రధాని మార్క్ కేర్నీ మాటల్లో చెప్పాలంటే 'అమెరికా ఇక విశ్వసించదగ్గ భాగస్వామి కాద'ని తేలిపోయింది. జర్మనీ చాన్సలర్ కాబోతున్న ఫ్రెడరిక్ మెర్జ్ అయితే ఇంకాస్త ముందుకుపోయారు. అమెరికా నుంచి యూరప్ స్వాతంత్ర్యాన్ని సాధించాలని పిలుపు నిచ్చారు. ఇదంతా చివరకు ప్రపంచంలో చైనా పలుకుబడి పెరగడానికి దోహదపడుతుందన్న స్పృహ ట్రంప్‌కు లేకుండా పోయింది. నియమాల ఆధారిత ప్రపంచమే ధ్యేయం అంటూ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాకు వ్యతిరేకంగా క్వాడ్‌ను రూపొందించి అమెరికా మనల్ని అందులో భాగస్వా ముల్ని చేసింది. సందర్భం వేరు కావొచ్చుగానీ ఆర్థికరంగంలో ఇవాళ అన్ని నియమాలనూ ఉల్లంఘిస్తున్న అమెరికాను క్వాడ్ విషయంలో మనం విశ్వసించవచ్చా అన్న సందేహం కలిగితే ఆశ్చర్యమే ముంది? మౌలికంగా మార్కెట్లు కచ్చితమైన అంచనాల ఆధారంగా ముందుకు కదులుతాయి. మదుపుదార్లు స్వేచ్ఛగా, నిర్భయంగా పెట్టుబడులు పెడతారు. సంపద పోగవుతుంది. కానీ ట్రంప్ చర్యలతో అంతా తలకిందులైంది. ఇక, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవటం ఇప్పట్లో సాధ్యమా?

# గ్రోక్ చెప్పిన 'పంచాంగం'




"అప్పు పుట్టింది బిడ్డా.. అంటే కొంప మునిగింది కొడుకా.." అన్నట్టుగా ఉంది దేశ ఆర్థిక పరిస్థితి. మొన్న ఉగాది పండగ నాడు కేంద్ర ప్రభుత్వానికి రాశిఫలితాలు ఎవరు చెప్పినట్టు లేరు. కానీ, కాస్త ఆలస్యంగా నైనా ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' కేంద్ర ప్రభుత్వ ఆదాయ వ్యయాలను బయట పెట్టింది. ప్రభుత్వ పాలన అప్పుల మీదే నడుస్తున్నదని ఆదాయం కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని పంచాంగ కర్త ఏఐ 'గ్రోక్' స్పష్టం చేసింది. మనం ఓసారి కనురెప్ప మూసి తెరిచేలోపు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అప్పు అక్షరాలా రూ.3.8 లక్షలు. చారు తాగినంత సేపట్లో 'చారు వాలా' సర్కార్ ఏకంగా రూ.2.28 కోట్ల అప్పు చేస్తున్నది. క్షణక్షణానికీ అప్పుల ఊబిలోకి దించేస్తూ 'అప్పులభారతం'గా దేశాన్ని మార్చేస్తున్నది. 2014 మార్చి 31 నాటికి దేశ అప్పులు రూ.55.87 లక్షల కోట్లు ఉంటే నేడు అది కాస్త రూ.185 లక్షల కోట్లకు చేరింది. 65 ఏండ్లలో దేశం చేసిన అప్పులతో పోల్చితే కేవలం పదేండ్లలోనే ట్రిపుల్ అప్పులు చేసిన ప్రధానిగా మోడీ ఘనత వహించారు. ఒక్కొక్కరి నెత్తిన రూ.1.27 లక్షల అప్పును పెట్టిందీ మోడీ సర్కార్. ఆదాయాన్ని రెట్టింపు చేయడంలో 'డబులింజన్ సర్కార్' దారుణంగా చతికిలబడినట్టు స్పష్టం చేసింది ఏఐ. దేశ అప్పులను మూడింతలు, తలసరి అప్పును రెండున్నర రెట్లు పెంచిందీ 'ట్రిపుల్ ఫెయిల్యూర్ సర్కార్'. ఇదే విషయాన్ని కుండబద్దలు కొట్టింది ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'. ప్రజలకు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వాలు..పౌరులకు ఆదర్శంగా నిలబడాల్సిన ప్రభుత్వాలే ఎడాపెడా అప్పులు చేసుకుంటూ పోతున్నాయని కాగ్ ఆక్షేపించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి చేస్తున్న అప్పులు కొండలా పెరిగిపోయాయి. అర్జెంటుగా అప్పులు తగ్గిం చాలని కాగే వాయించాల్సి వచ్చిందంటే.. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వం దేశ జీడీపీలో 40శాతం వరకు అప్పులు చేసుకునే వెసులుబాటు ఉన్నది. అదే రాష్ట్రాలు అయితే 20 శాతానికి లోబడి మాత్రమే అప్పులు చేయాల్సి ఉంటుంది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ఎడాపెడా అప్పులు చేస్తూనే రాష్ట్రాలను మాత్రం అప్పులు చేయవద్దని సుద్దులు చెబుతుంటే ఆ 'శ్రీరంగ నీతులు..' ఏ రాష్ట్రం పట్టించుకుంటుంది? ఉచితాలు, సబ్సిడీలు, ఇతర రాయితీలు, నగదు బదిలీ పథకాలు రద్దు చేసుకోవాలని ఒత్తిడి చేయడం వారి రెండు నాలుకల ధోరణికి నిదర్శనం. 'మీ రాష్ట్రం ఎంత అప్పు చేసింది? కార్పొరేషన్లు ఎంత మేరకు రుణాలు తెచ్చాయి? అప్పులపై కడుతున్న వడ్డీ ఎంత? ఏటా ఎంత చెల్లిస్తున్నారు? పీడీ ఖాతాలు ఎన్ని? వాటి లావాదేవీల వివరాలు ఏమిటి? ఖజానా నుంచి కార్పొరేషన్ల ఎస్క్రో ఖాతాలకు మళ్లించిన నిధుల వివరాలేవి? కార్పొరేషన్లకు బడ్జెట్లో గ్రాంట్ ఇన్‌ఎయిడ్ పేరుతో ఇస్తున్న నిధులెన్ని? కేంద్ర పథకాల నిధులను, స్థానిక సంస్థల గ్రాంట్లను పీడీ ఖాతాలకు మళ్లించడం నిజమా? ఎన్నివేల కోట్లను మళ్లించారు?.. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం అడిగిన ప్రశ్నలు!" ఇప్పుడు అవే ప్రశ్నలు కేంద్రాన్ని అడగాల్సిన పరిస్థితి. కేంద్రం చేసిన అప్పుల నిధులను ఉత్పత్తి రంగాలు, అభివృద్ధి పథకాలకు ఖర్చు చేసినట్లయితే దేశంలో ఎకనమిక్ యాక్టివిటీ జరిగి ఉండేది. రాష్ట్రాలు సైతం ఆర్థికంగా నిలదొక్కుకునేవి. కానీ అలా చేయకుండా అనుత్పాదక రంగాలపైన లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం మూలంగా అభివృద్ధి లేకుండా, ఎకనమిక్ యాక్టివిటీ లేక, సంక్షేమ రంగాలు, సేవా రంగాలపైన కూడా ఖర్చు చేయకపోవడంతో ప్రజల కొనుగోలుశక్తి పూర్తిగా పడిపోయింది. ఈ దివాలాకోరుతనానికి కారకులెవరు? పోనీ ఇన్ని లక్షలకోట్లు అప్పులు చేసినా ప్రజలకు ఒరిగిందేమీ లేదు. కనీసం వారు చెప్పిన ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలైనా ఇచ్చిందా అంటే అదీ లేదు. దేశంలో పెరిగిందల్లా అసమానతలే. సామాన్యుడు, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు బతకడానికి అప్పులు చేసే పరిస్థితి వచ్చింది. ఇదీ టూకీగా మన దేశం పరిస్థితి. ఇంకా మన ప్రధాని మోడీ మన దేశం విశ్వగురు కాబోతోందని, ప్రపంచంలో అయిదో స్థానం నుంచి మూడో స్థానానికి మన ఎకానమీ ఎగబాకనుందని పేర్కొంటారు! మీ చెప్పులో కాళ్లు పెట్టే రాష్ట్రాలు సైతం బిలియన్ డాలర్ ఎకానమీ అని, ట్రిలియన్ డాలర్ ఎకానమీ అని ఈ 'కల్లబల్లి' మాటలు ఇంకా ఎంత కాలం చెబుతారు? ఇంకా నల్లధనం వెలికి తీసి జనం ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పిన ముచ్చటనే ఆయన ప్రతీ మాటలో గుర్తుకు వస్తుంటుంది! వట్టి మాటలు నమ్మే పరిస్థితుల్లో ఇప్పుడు దేశ ప్రజలు లేరు మోడీజీ! ఏమి చెప్పినా నిజమా, అబద్ధమా అని క్రాస్ చెక్ చేసుకుంటున్నారు!

## దేశ ప్రజల శ్రేయస్సుకు స్టాండింగ్ కమిటీల సూచనలు కీలకం



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీలు భారతీయుల జీవితాలను మెరుగుపరిచేవిధంగా సూచనలిస్తాయని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ హైలెట్ చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంటు బడ్జెట సమావేశాల్లో ప్రతిపక్షాలు అనుసరించాల్సిన వ్యూహాలపై, చర్చించాల్సిన అంశాలపై స్టాండింగ్ కమిటీలు మార్గనిర్దేశనం చేశాయని ఆయన అన్నారు. 'చరణ్‌జిత్ సింగ్ చన్నీజీ అధ్యక్షతన ఉన్న వ్యవసాయ కమిటీ చట్టబద్ధమైన ఎంఎస్‌పిని సిఫార్సు చేసింది. పంట వ్యర్థాల సేకరణలో అదనపు పరిహారం, రైతులకు, మత్స్యకారులకు కల్పించే రక్షణ విషయాల్లో తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సిఫార్సు చేసింది అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మరికొన్ని కమిటీలకు సంబంధించిన సూచనలను ఆయన ప్రస్తావించారు. సప్తగిరి ఉలక నేతృత్వంలోని గ్రామీణాభివృద్ధి కమిటీ ఎంఎన్‌ఆర్ఇజిఎ పథక విస్తరణ, బలోపేతానికి కృషి చేయాలని సూచించింది. అలాగే ఈ పథకలో కూలీలకు ఎదురవుతున్న (ఆధార్ లింకు) అనవసర అడ్డంకులను తొలగించాలని సూచించింది. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజరుసింగ్ నేతృత్వంలోని విద్యా, మహిళలు, చిన్నారులు, యువత, క్రీడల కమిటీ ఉపాధ్యాయుల పోస్టులను పెంచాలని, అంగన్‌వాడీ వర్కర్లకు గౌరవవేతనం పెంచాలని, వారి జీతాలను సకాలంలో చెల్లించాలని, పేపర్ లీకేజీలు జరగకుండా చూడాలని కోరింది. విదేశాలలో ఉన్న భారతీయ వలస కార్మికుల కోసం రక్షణాత్మక చర్యలు తీసుకోవాలని డాక్టర్ శశిథరూర్ అధ్యక్షతన విదేశాంగ కమిటీ సూచించింది. ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే అని రాహుల్‌గాంధీ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. భారత ప్రజల హక్కులు, శ్రేయస్సు కోసం పోరాడటానికి ప్రతి ప్రజాస్వామ్య సంస్థను ఉపయోగించుకుంటాము అని ఆయన అన్నారు.

## మరో ఉత్సవానికి అయోధ్య ముస్తాబు



అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య లోగల రామాలయం మరో ఉత్సవానికి సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమం మే నెలలో జరగనున్నదని తెలుస్తోంది. 2024, జనవరి 22న జరిగిన బాలరాముని ప్రాణప్రతిష్ఠ తరువాత ఇప్పుడు మందిర నిర్మాణంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. మే నెలలో ఆలయంలోని మరికొన్ని విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారులు త్వరలో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం మందిర నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి . ఈ పనులు 2025 చివరి నాటికి పూర్తి కావచ్చని అంచనా. మే నెలలో అయోధ్యలో జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమంతో దేశవ్యాప్తంగా అయోధ్యపైకి మరోమారు అందరి దృష్టి మరలనుంది. 2024, జనవరి 22న రామాలయంలోని గర్భగుడిలో బాలరాముణ్ణి ప్రతిష్ఠింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో పాటు దాదాపు 7,000 మంది ప్రముఖులు పాల్గొన్నారు. రామ మందిరం మూడు అంతస్తులతో నిర్మితమవుతోంది. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ పూర్తయింది. మిగిలిన అంతస్తులతో పాటు శిఖర నిర్మాణం కొనసాగుతోంది. ఇవి కొనసాగుతుండగానే మే నెలలో ఆలయ సముదాయంలోని ఇతర దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన జరగనుంది. దశావతారం, శేషావతారం, నిషాదరాజు, శబరి, అహల్య, తులసీదాస్ తదితర మహనీయులకు సంబంధించిన 18 నూతన మందిరాల నిర్మాణం కొనసాగుతున్నదని ట్రస్ట్ పేర్కొంది. మే నెలలో జరిగే కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు అయోధ్యకు తరలివస్తారని ట్రస్ట్ భావిస్తోంది. రామాలయంలో బాలరాముని విగ్రహాన్ని ప్రతిష్ఠించిన అనంతరం ఆలయానికి రోజుకు సగటున లక్షమంది వరకూ భక్తులు వస్తున్నారు. కాగా మే నెలలో జరిగే విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావచ్చిన సమాచారం. ఈ కార్యక్రమం కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, తాత్కాలిక టెంట్ సిటీలను సిద్ధం చేస్తోంది.

## 'ఇజ్రాయెల్'ను నాశనం చేస్తాం, కిల్ బిల్.. రూ.4 వేల కోట్లు!
### ఇరాన్ నేతలకు హమాస్ అభ్యర్థన
### ఆ దన్నుతోనే అక్టోబరు 7 నరమేధం
### ఇజ్రాయెల్ చేతికి పత్రసహిత ఆధారాలు



జెరూసలేం: 'ఇజ్రాయెల్'ను సర్వ నాశనం చేయడానికి ఇరాన్ నుంచి హమాస్ ఉగ్రవాద సంస్థ భారీగా సొమ్మును అభ్యర్థించింది. ఈ 'కిల్ బిల్' 50 కోట్ల డాలర్లు. మన కరెన్సీలో చెప్పాలంటే రూ.4,295 కోట్లు. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ఆదివారం ఈ సంగతి వెల్లడించారు. ఇరాన్ నుంచి అంత మొత్తాన్ని హమాస్ నేతలు యాహ్యా సిన్వర్, మహమ్మద్ దీఫ్ ఆర్థిక సాయంగా కోరినట్టు తెలిపే ఆధారసహిత పత్రాలు ప్రస్తుతం ఇజ్రాయెల్ చేతికి చిక్కాయి. సిన్వర్, దీఫ్ ఇద్దరూ ఇటీవల మరణించారు. గాజాపై తాజా దాడుల సందర్భంగా తమ సైనికులకు ఆ పత్రాలు దొరికాయని, వాటిని ఇజ్రాయెల్ రక్షణ బలగాల (ఐడీఎఫ్) 'ఇంటెలిజెన్స్ కేటలాగ్ యూనిట్'కు పంపామని కాట్జ్ తెలిపారు. ఆ పత్రాలు 2020 అక్టోబరు– 2021 జూన్ మధ్య కాలానికి చెందినవని, తాజా యుద్ధం నేపథ్యంలో సిన్వర్ వాటిని భూగర్భ సొరంగంలోకి తెచ్చాడని తెలుస్తోంది. ఇరాన్–హమాస్ దోస్తీకి ఆ పత్రాలు సాక్ష్యాధారాలని కాట్జ్ చెప్పారు. ఇరాన్ అందించిన దన్నుతోనే 2023 అక్టోబరు 7న ఇజ్రాయెలీలపై హమాస్ నరమేధానికి పాల్పడిందని చెప్పారు. 50 కోట్ల డాలర్ల ఆర్థిక సాయం కావాలని యాహ్యా సిన్వర్, మహమ్మద్ దీఫ్ చేసిన విజ్ఞప్తికి ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ 'కుద్స్ ఫోర్స్' (పాలస్తీనా వ్యవహారాలు) హెడ్ సయీద్ ఇజాదీ ఆమోదం తెలిపారని కాట్జ్ వెల్లడించారు. ఆంక్షలు, ఆర్థిక సమస్యల్లో ఇరాన్ సతమతమవుతున్నప్పటికీ ఇజ్రాయెల్, అమెరికాలతో నెలకొన్న వైరానికి అత్యధిక ప్రాధాన్యమిస్తూ ఆ మొత్తాన్ని అందించడానికి ఇజాదీ ఒప్పుకున్నారని చెప్పారు. హమాస్, హెజ్బొల్లా, హౌతీలతోపాటుగా ఇరాక్, సిరియాల్లోని ఉగ్రవాద సంస్థల దుశ్చర్యలకు మూలం ఇరాన్ అని, 'పాముకు తల' ఇరాన్ అని ప్రపంచమంతా గ్రహించాలని కాట్జ్ కోరారు. దాడులకు సంబంధించిన కచ్చితమైన సమయం, 'అక్టోబరు 7 ప్రణాళికల' గురించి ఇరాన్ నాయకత్వానికి తెలియదని, అయితే ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ) శిక్షణ, ఆయుధాలు, నిధులు లేకుండా అక్టోబరు 7న హమాస్ ఊచకోతకు పాల్పడేది కాదని ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ భావిస్తోంది. ఇరాన్ నుంచి రూ.1,300 కోట్ల (154 మిలియన్ డాలర్లు) నిధులు హమాస్ ఉగ్ర సంస్థకు బదిలీ అయినట్టు తెలిపే పత్రాలను ఖాన్ యూనిస్ భూగర్భ సొరంగాల నుంచి ఇజ్రాయెల్ రక్షణ బలగాలు సంపాదించి గత ఏడాది ఫిబ్రవరిలో ప్రదర్శించాయి.


# స్నేహబంధం... బలోపేతం



భారత్– శ్రీలంక మధ్య సుదీర్ఘ చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయి. మానవీయ విపత్తులు, ఆర్థిక సంక్షోభాలు వచ్చినప్పుడల్లా ఒక పెద్దన్నగా భారత్ ముందుండి శ్రీలంకకు మద్దతు ఇచ్చిన దాఖలాలు అనేకం ఉన్నాయి. అయితే, గత దశాబ్దంలో మహిందా రాజపక్సే పరిపాలనలో ఈ ద్వైపాక్షిక సంబంధాల్లో కొన్ని అపోహలతో పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ సమయంలో శ్రీలంక తొందరపాటుతో చైనా వైపు మొగ్గుచూపింది. ముఖ్యంగా 'బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టు'లో భాగంగా 'హంబన్‌టోట పోర్టు'ను 99 సంవత్సరాల లీజుకు ఇవ్వడం చైనాకు వ్యూహాత్మక ఆధిక్యం ఇచ్చింది. దీని వల్ల శ్రీలంక భయంకరమైన అప్పుల వలలో చిక్కుకుంది. ఈ సంక్షోభ పరిస్థితులనుంచి విముక్తి పొందేందుకు శ్రీలంక ప్రజలు ఇటీవల మార్క్సిస్ట్ నాయకుడు అనుర కుమార దిసనాయికేను అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఆయన డిసెంబర్ 2024లో ఢిల్లీకి వచ్చినప్పుడు భారత భద్రతకు వ్యతిరేకంగా తమ భూభాగాన్ని వాడనివ్వమని స్పష్టంగా హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ఇటీవల ప్రధాని మోడీ శ్రీలంక పర్యటనలో కూడా ఆయన పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో జరిగిన ఒప్పందాలు ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపునిచ్చాయి. మోడీకి శ్రీలంక ప్రభుత్వం అత్యున్నత పౌరపురస్కారమైన 'మిత్ర విభూషణ'ను అందజేయడం గౌరవదాయక పరిణామం. శ్రీలంకను మద్దతు ఇచ్చే దేశం గా, భారత్‌కు ఒక విశ్వసనీయ మిత్రుడిగా నిలుస్తోంది. భౌగోళికంగా శ్రీలంక, భారతీయ సముద్ర జలమార్గాల మధ్య కీలక స్థానంలో ఉంది. ఈ కారణంగా ఇది జియో పాలిటిక్స్‌లో వ్యూహాత్మకంగా కీలక ప్రాంతం. ఈ ఖాళీని చైనా పూర్తిగా ఆక్రమించకుండా ఉండేందుకు భారత్ జాగ్రత్తగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా ఇటీవల జరిగిన రక్షణ ఒప్పందం ద్వారా భద్రతాపరమైన సహకారం మరింత బలపడనుంది. ప్రత్యేకించి త్రికోణమలే ప్రాంతాన్ని యుఎఇతో కలిసి ఎనర్జీ హబ్‌గా అభివృద్ధి చేయాలన్న నిర్ణయం, 120 మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం ఇవన్నీ శ్రీలంక విద్యుత్ అవసరాలను తీర్చడంలో మైలురాళ్లుగా నిలుస్తాయి. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లోనూ ఇరుదేశాల మధ్య సహకార ఒప్పందాలు కుదిరాయి. 2022లో శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు చైనా, దాని భద్రతలకే ప్రాధాన్యతఇచ్చి పక్కకు నిలబడ్డది. అదే సమయంలో భారత్ మాత్రం నాలుగు బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని అందించి చక్కటి మిత్రధర్మాన్ని చాటింది. 2024 చివర నాటికి భారత్ గత ఆరు నెలల్లో 100 మిలియన్లకుపైగా అమెరికా డాలర్ల రుణాలను గ్రాంట్‌లుగా మార్చిన విషయాన్ని మోడీ ప్రకటించారు. ఈ చర్యలు శ్రీలంక పునరుద్ధరణకు తోడ్పడే ప్రయత్నాల్లో భాగమే. ఇటీవలి పర్యటనలో ప్రధాని మోడీ శ్రీలంక తూర్పు ప్రావిన్సుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి రూ. 240 కోట్ల స్థానిక కరెన్సీ మద్దతునిచ్చేందుకు హామీ ఇచ్చారు. అంతేగాక, ఇప్పటికే ఉన్న రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే ఈ సహకారం నిరంతరం కొనసాగాలంటే శ్రీలంక ప్రభుత్వం అక్కడి తమిళుల ఆకాంక్షలను గౌరవించాలి. చట్టసమితి ప్రకారం ప్రావిన్సియల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. భారత్ చేసిన ఈ సహాయాన్ని ప్రగాఢ మైత్రీ బంధంగా మార్చాలి. మొత్తానికి మోడీ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త దిశనిచ్చింది. భద్రత, ఆర్థిక అభివృద్ధి, మానవ సంబంధాల పరంగా భారత్ –శ్రీలంక మధ్య తిరిగి విశ్వాసం నెలకొంటోంది. అయితే ఇది స్థిరంగా ఉండాలంటే, పరస్పర గౌరవం, మానవతా విలువలు మార్గదర్శిగా నిలవాలి. ఇదే నిజమైన మిత్రత్వానికి పునాది అవుతుంది.

# ఏఐకి మానవమేధ

### గూగుల్ సంచలన అంచనా
### 2030 కల్లా ఏజీఐ
### మానవాళిపై తీవ్ర ప్రభావం



మానవునికి మాత్రమే సాధ్యమయ్యే అపార మేధస్సును త్వరలోనే కృత్రిమమేధ సాధించనుందని గూగుల్ సంస్థ సంచలన అంచనాకొచ్చింది. సృజనాత్మకత, మానవీయత, ఉద్వేగాలు మనిషికి మాత్రమే సొంతమని, మరమనుషుల్లాంటి కృత్రిమ మేధకు ఇవి సాధ్యం కాదని ఇన్నాళ్లూ శాస్త్రవేత్తల్లో ఉన్న అభిప్రాయాలు త్వరలో పటాపంచలు కాబోతున్నాయని గూగుల్ అనుబంధ డీప్‌మైండ్ సంస్థ సహ వ్యవస్థాపకుడు షేన్‌లెగ్ ఒక అంచనాకొచ్చారు. షేన్‌లెగ్ సహ రచయితగా సేవలందించిన ఒక విస్తృతస్థాయి నూతన పరిశోధన పత్రంలో సంబంధిత వివరాలున్నాయి. మానవాళికి కృత్రిమమేధ పెనుముప్పుగా పరిణమించనుందని అధ్యయనం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.

### ఏజీఐతో వినాశనం

కృత్రిమ మేధ మానవ స్థాయి మేధస్సును సాధించడాన్ని ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ) అంటారు. 2030 ఏడాదికల్లా ఏజీఐ సాకారమవుతుందని పరిశోధనా పత్రం అంచనా వేసింది. అసాధారణ ప్రజ్ఞాపాటవాలున్న ఏజీఐ సృష్టించే పెనుమార్పులకు మానవాళి వినాశనం చెందే ప్రమాదముందని అభిప్రాయపడింది. "ఏజీఐ ఎంతటి తీవ్రమైన హాని కల్గిస్తుందనే విషయం కంటే ఆ హాని తాలూకు దుష్పరిణామాలను సమాజం ఏ మేరకు తట్టుకోగలదు, ఎంతమేరకు కోలుకుని మనుగడ సాగించగలదనేవే ఇక్కడ ప్రధానం" అని పరిశోధన పత్రంలో అధ్యయనకారులు వ్యాఖ్యానించారు. అయితే మానవాళికి ఏజీఐ ఏ రకమైన హాని తలపెడుతుంది, వాటి తీవ్రత ఎంత ఉండొచ్చనే వివరాలను మాత్రం పేర్కొనలేదు. కాకపోతే ఏజీఐ ముప్పును ఎదుర్కొనేలా మానవాళి ఇప్పటినుంచే సంసిద్ధం కావాల్సిన అవసరం చాలా ఉందని నొక్కిచెప్పారు. గూగుల్, ఇతర కృత్రిమమేధ రంగ సంస్థలు కలిసి ఈ సమస్యకు ఉమ్మడి పరిష్కారం కనిపెట్టాలని సూచించారు.

### అంతా అస్తవ్యస్తం

అందుబాటులో ఉన్న సమాచారంతో ఏజీఐ చాలా గిమ్మిక్కులు చేయొచ్చు. డేటాను తమకు అనుకూలంగా మార్చేయొచ్చు. దుర్వినియోగం చేయొచ్చు. తప్పులతడకగా డేటాలో మార్పులు చేయొచ్చు. డేటా ప్రాథమిక లక్ష్యాన్నే ఏమార్చొచ్చు. ఇతరులకు హాని తలపెట్టేందుకు ఇప్పటికే కొందరు ఏఐను విస్తృతంగా దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో ఏజీఐ ఇంకెంత హాని తలపెట్టొచ్చనే అంచనాలను పరిశోధన పత్రం ప్రస్తావించింది. "వచ్చే పదేళ్లలో ఏజీఐ అందుబాటులోకి రావొచ్చు. అది మానవమేధను మించిపోవచ్చు. అప్పుడది సొంతంగా ఆలోచిస్తూ తనకు నచ్చిన ఫలితాలనే ఇవ్వొచ్చు" అని డీప్‌మైండ్ సీఈఓ డెమిస్ హసాబిస్ ఫిబ్రవరిలో ఆందోళన వ్యక్తంచేయడం తెలిసిందే. ఏజీఐలను సహేతుకతతో మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడేలా, వినాశనానికి తావులేకుండా అభివృద్ధి చేయాలని, సంబంధిత సంస్థలన్నింటిపై అజమాయిషీగా ఐరాస వంటి నియంత్రణ వ్యవస్థ ఉండాలని ఆయన కొంతకాలంగా పోరాటం చేస్తున్నారు. "ఏజీఐ అత్యంత సురక్షిత వ్యవస్థగా మాత్రమే ఉండేలా, సంఘవ్యతిరేక శక్తుల చేతుల్లో పడకుండా పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ప్రపంచ దేశాల్లో ఏజీఐల కోసం ఎలాంటి పరిశోధనలు జరుగుతున్నాయనే దానిపై నిఘా ఉండాలి. మానవాళికి సురక్షితం కాని ప్రాజెక్టులపై కన్నేసి ఉంచేలా పెద్దన్న వంటి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి" అని డెమిస్ గతంలో అన్నారు.

### ఏమిటీ ఏజీఐ?

కృత్రిమమేధ (ఏఐ) మరో ముందడుగు వేస్తే అదే ఏజీఐ. ఏఐ మనమిచ్చిన పనులు, టాస్క్‌లను మాత్రమే పూర్తి చేస్తుంది. అంతకుమించి సొంతంగా ఆలోచించదు. కానీ ఏజీఐ అలా కాదు. ఇచ్చిన పనిని ఎందుకిచ్చారు, అందులో ఎంత చేయాలి, ఆ పని అసలు నాకెందుకిచ్చారు, ఇచ్చిన డేటాలో భవిష్యత్తులో నా సొంతానికి పనికొచ్చేవి ఏమేమున్నాయి వంటివాటిని స్వీయసమీక్ష చేసుకోగలదు. అంటే సొంతంగా ఆలోచించగలదు. తుది ఫలితం పొందడం కోసం మనం ఏజీఐకు ఏదైనా సమాచారమిస్తే అది డేటాను అర్థంచేసుకుని, వాటి నుంచి కొత్త విషయాలను నేర్చుకుని, తనకు అన్వయించుకుని తుది ఫలితాన్నిస్తుంది. ఆ వివరాలను శాశ్వతంగా గుర్తుంచుకుంటుంది. దాంతో భవిష్యత్తులో మానవులు అడిగే, కోరే, అభ్యర్థించే విషయాలపై ఏఐ సైతం సొంత నిర్ణయం తీసుకున్నాకే పని మొదలుపెడుతుందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మానవమేధను ఔపోసన పట్టే ఏజీఐ మనిషి దైనందిన జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే చర్చ ఇప్పుడు మొదలైంది.

# ఏజెంటిక్ ఏఐలో భారత్ టాప్!

### సొంతంగా తయారీపై కంపెనీల ఆసక్తి...
### డెలాయిట్ నివేదిక




న్యూఢిల్లీ: కృత్రిమ మేధకు సంబంధించి ఏజెంటిక్ ఏఐ వినియోగంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోంది. దేశీయంగా పలు వ్యాపార సంస్థలు దీనిపై మరింతగా దృష్టి పెడుతున్నాయి. దాదాపు 80 శాతం సంస్థలు తమ అవసరాల కోసం సొంతంగా ఏఐ ఏజెంట్లను తయారు చేసుకోవడంపై ఆసక్తిగా ఉన్నాయి. భారత్‌లో జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వినియోగం తీరుతెన్నులపై డెలాయిట్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం 80 శాతం భారతీయ సంస్థలు అటానమస్ ఏజెంట్లను తయారు చేసుకునే అవకాశాలను పరిశీలిస్తున్నాయి. ఏజెంటిక్ ఏఐ విషయంలో గణనీయంగా మార్పులు చోటు చేసుకోవడాన్ని ఇది సూచిస్తోందని నివేదిక పేర్కొంది. 70 శాతం కంపెనీలు జెన్‌ఏఐని ఆటోమేషన్ కోసం ఉపయోగించుకోవడంపై ఆసక్తి కనపర్చగా, సగానికి పైగా కంపెనీలు దాదాపు పది జెన్‌ఏఐ ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. మనిషి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేకుండా, స్వతంత్రంగా నిర్దిష్ట పనులను పూర్తి చేసేందుకు ఉపయోగపడే ఏఐ సిస్టమ్‌లను అటానమస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తారు. వివిధ పనులు, ప్రక్రియలను ఆటోమేట్ చేసేందుకు వీటిని వినియోగించుకునే విధానాన్ని ఏజెంటిక్ ఏఐగా పరిగణిస్తారు. ఈ సాంకేతికతపై ఆసక్తి పెరుగుతుండటమనేది .. కొత్త ఆవిష్కరణలు, సామర్థ్యాలను మెరుగుపర్చుకునేందుకు కంపెనీలు ఏఐని ఉపయోగించుకునే విధానంలో వస్తున్న మార్పులను సూచిస్తోందని నివేదిక పేర్కొంది.

### సవాళ్లూ ఉన్నాయి..

ఏఐ వినియోగం పెరుగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లూ ఉంటున్నాయి. తప్పిదాలు (36 శాతం), పక్షపాతం (30 శాతం), డేటా నాణ్యత (30 శాతం)లాంటివి భారీ స్థాయిలో వినియోగానికి సమస్యగా ఉంటున్నాయి. వెంటనే వినియోగించుకోవడానికి వీలుగా ఉండే రెడీమేడ్ ఏఐని ఎక్కువగా కంపెనీలు ఎంచుకుంటూ ఉండటంతో అవసరాలకు తగ్గట్లుగా వాటిలో పెద్దగా మార్పులు, చేర్పులు చేయడానికి అవకాశాలు ఉండటం లేదు. పైపెచ్చు కొన్నాళ్లకు కొరగాకుండా పోయేలా ఉంటున్నాయి. తాము ప్రస్తుతం ఉపయోగిస్తున్న సొల్యూషన్స్ రెండేళ్లలోపే పనికి రాకుండా పోయే అవకాశం ఉందని 28 శాతం కంపెనీలు భావిస్తున్నాయి.

### ఆశాభావంతో కంపెనీలు..

ఏఐని విస్తృతంగా వినియోగించుకోవడంపై సవాళ్లు నెలకొన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో వాటిని అధిగమించగలమని దేశీ కంపెనీలు ఆశాభావంతో ఉన్నాయి. ఎప్పటికప్పుడు వేగంగా మారిపోతున్న ఈ రంగంలో వృద్ధి చెందేందుకు, అగ్రస్థానాన్ని నిలబెట్టుకునేందుకు భారత్ మరిన్ని పెట్టుబడులు పెట్టాల్సి ఉంటుందని, కొత్త ఆవిష్కరణలపై మరింతగా దృష్టి పెట్టాల్సి ఉంటుందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ మౌమితా సర్కార్ తెలిపారు. కొన్ని దేశీ సంస్థలు సొంతంగా తయారు చేసుకోవడం కాకుండా ఏఐ సొల్యూషన్స్‌ను కొనుక్కోవడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో అవసరాలకు అనుగుణంగా మల్చుకోగలిగేలా వాటిని తీర్చిదిద్దాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఏఐ పురోగమనంలో ముందంజలో ఉండేందుకు, దీర్ఘకాలంలో అధిక ప్రయోజనాలను పొందేందుకు, పరిస్థితులకు తగ్గట్లుగా మల్చుకోగలిగే ఆవిష్కరణలపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని సర్కార్ చెప్పారు. ఇటు వినియోగం వేగవంతం కావడం అటు దీర్ఘకాలంలో నిలబడగలిగే వ్యూహాలను అమలు చేయడం మధ్య సమతూకం పాటించడమే ఏఐపై పెట్టుబడులకు కీలకమని వివరించారు.